www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
03.03.2024
సంపుటి:2 సంచిక:139

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## శాటిలైట్ టౌన్‌షిప్.. రియల్ బూస్టప్

- నగరంలో తెరమీదకు శాటిలైట్ టౌన్‌షిప్ విధానం
- సిటీ నలువైపులా ఏర్పాటు చేసేందుకు కొత్త సర్కార్ సన్నాహాలు
- ఆమాంతంగా పెరుగుతున్న ధరలకు కళ్లెం

..మిగతా 4 లో



# మరో గ్యారంటీ

**మార్చి11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం**

- అర్హు లైన పేదలకు లబ్ధి జరిగేలా మార్గదర్శకాలు
- సొంత జాగాలో ఇల్లు నిర్మిస్తే.. రూ.5 లక్షల సాయం
- మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇండ్లు
- విధివిధానాలపై ఆఫీసర్లతో సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ
- గత ప్రభుత్వం చేసిన 'డబుల్' తప్పులు చేయొద్దు
- అసలైన అర్హు లకు లబ్ధి జరిగేలా గుర్తించాలి
- పథకం అమలుపై సీఎం సీరియస్‌ఫోకస్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి మరో గ్యారంటీ అమలుపై కసరత్తు చేస్తున్నారు. మార్చి 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని నిర్ణయించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఇల్లు లేని అర్హులందరికీ పథకం వర్తింపజేయాలని, అందుకు అనుగుణంగా వెంటనే విధివిధానాలను తయారు

..మిగతా 2 లో



## అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్

- గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి
- సెంటర్ల సొంత బిల్డింగ్స్‌కోసం ప్రపోజల్స్‌రెడీ చేయాలి
- చిన్నారులను ఆకర్షించేలా అంగన్‌వాడీలకు మంచి డిజైన్లు
- దివ్యాంగులకు, విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల అమలు చేస్తం
- ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రభుత్వం స్పెషల్‌పాలసీ
- వుమెన్‌అండ్ చైల్డ్‌వెల్ఫేర్ రివ్యూలో సీఎం రేవంత్ రెడ్డి

..మిగతా 2 లో



## టీఎస్ఆర్టీసీకి జాతీయ స్థాయి అవార్డులు

- 2022-23 ఏడాదిలో వివిధ పురస్కారాలు
- రహదారి భద్రతలో ప్రథమ బహుమతి
- ఈ నెల 15న ఢిల్లీలో బహుమతి ప్రదానం
- ఏఎస్ఆర్‌టీయూ ప్రకటన
- హర్షం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీకి జాతీయ స్థాయి అవార్డుల పంట పండింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్స్ (ఏఎస్ఆర్‌టీయూ) ఏటా అందించే ప్రతిష్ఠాత్మక ఐదు నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్సలెన్స్ అవార్డులు ఆర్టీసీ సంస్థను వరించాయి. 2022- 23 ఏడాదిలో రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం, తదితర కేటగిరిల్లో ఈ జాతీయ స్థాయి పురస్కారాలు టీఎస్ఆర్టీసీకి దక్కాయి.రహదారి భద్రతలో ప్రథమ బహుమతి,

..మిగతా 2 లో



# 'యాదాద్రి' కాదు.. యాదగిరి గుట్టనే..

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కామెంట్
- ప్రభుత్వం త్వరలో జీవో ఇస్తుందని వెల్లడి
- నాలెడ్జ్‌లేని కేటీఆర్ గురించి మాట్లాడి వేస్ట్
- హరీశ్‌రావు కూడా బీజేపీలోకి వెళ్లడం ఖాయం
- కాళేశ్వరం చీఫ్‌డిజైనర్ మేడిగడ్డకు ఎందుకు పోలే?
- మీడియా చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు

..మిగతా 2 లో

## అధికారం చేతుల్లో ఉంటే ఏమైనా చేస్తారు

- కావాలనే కొంతమంది నన్ను టార్గెట్ చేశారు
- మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి
- హెచ్‌ఎండీఏ లేఅవుట్‌లో అక్రమంగా రోడ్డు నిర్మాణం
- తొలగించాలని కలెక్టర్ ఆదేశాలు



**విశాలభారతి, హైదరాబాద్:**

మాజీ మంత్రి, మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి హెచ్ఎండీఏ అధికారులు షాకిచ్చారు. హెచ్ఎండీఏ లేఅవుట్‌లో ఆయన వేసుకున్న రోడ్డును శనివారం అధికారులు తొలగించారు. వివరాల్లోకి వెళితే..

..మిగతా 2 లో



## శాశ్వతంగా ఎన్డీఏలోనే ఉంటా

- ఇండియా కూటమికి ఆ పేరు వద్దన్నా..
- అయినా దాన్నే ఖరారు చేశారు
- బీహార్ అభివృద్ధికి కృషి చేస్తా
- మీతోనే కలిసి నడుస్తా

**- బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్**

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

ఇకపై కూటమి మారబోయేది లేదని బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ అన్నారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని ప్రధాని మోదీ సాక్షిగా ఆయన హామీ ఇచ్చారు. ఔరంగబాద్‌లో శనివారం జరిగిన బహిరంగ సభలో మోదీతో పాటు పాల్గొన్న నీతీశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.''గతంలో కూటమి (ఇండియా కూటమిని ఉద్దేశిస్తూ)కి ఆ పేరు పెట్టేందుకు నిరాకరించా. అయినప్పటికీ వారు దాన్నే ఖరారు చేశారు. ఈ కారణాలతో తిరిగి ఎన్డీయే గూటికి చేరా. ఇప్పటికీ సీట్ల సర్దుబాటు అంశం కొలిక్కిరాలేదు. గతంలో ఎన్నోసార్లు ప్రధాని ఇక్కడికి వచ్చారు. ఈసారి మీతో కలిసి ఉన్నందుకు నేనెంతో అదృష్టవంతుడిని. శాశ్వతంగా కూటమి మారకుండా.. మీతోనే కలిసి నడుస్తా. బిహార్ అభివృద్ధికి కృషి చేస్తా'' అని ప్రధానితో నీతీశ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రచారాన్ని ముమ్మరం చేసిన ప్రధాని ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. నేడు బిహార్‌కు చేరుకున్న ఆయన రూ.21,400 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. తనకు వేయబోయిన పూలమాలను నీతీశ్‌తో కలిసి పంచుకున్నారు. నీతీశ్‌కుమార్ ఎన్డీయేతో పొత్తు కుదుర్చుకుని సీఎం పీఠమెక్కిన తర్వాత మోదీ రాష్ట్రంలో చేసిన తొలి పర్యటన ఇదే.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు 'వంశ పాలకులు' భయపడుతున్నారని, అందుకే పార్లమెంటులో అడుగుపెట్టేందుకు రాజ్యసభ దారులు వెతుకుతున్నారని విపక్షాలను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. వంశ పాలనలో మునిగిపోయి, ప్రజల మనసుల్లో భయాందోళనలు సృష్టించిన వారిని ఎన్డీయే కూటమి కట్టడి చేసిందని.. రాష్ట్రంలో 'కాంగ్రెస్ ఆర్జేడీ' దోస్తీని ఉద్దేశించి విమర్శలు చేశారు. బిహార్‌లో అభివృద్ధి, చట్టబద్ధమైన పాలన, మహిళలకు భద్రత తన 'గ్యారంటీ' అని చెప్పారు.

# మా పదేండ్ల కష్టానికి ఫలితం దక్కింది

- రక్షణశాఖ భూములివ్వడం మా ఘనతే
- కేంద్రం ఆమోదం తెలపడం హర్షనీయం
- స్కైవేల నిర్మాణాలకు తొలిగిన అడ్డంగులు
- ఇది ముమ్మాటికీ మా విజయమే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి పదేళ్ల పాటు ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు బీఆర్ఎస్ చేసిన సుదీర్ఘ పోరాటం ఫలించడం సంతోషంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌కరీంనగర్ రాజీవ్ రహదారి, హైదరాబాద్‌నాగపూర్ జాతీయ రహదారి రూట్లలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రక్షణ శాఖ భూములు ఇవ్వడానికి కేంద్రం పచ్చజెండా ఊపడం పట్ల కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయమని గుర్తుచేశారు. గత ఏడాది జూలై 31న జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం వీటిపై నిర్ణయం తీసుకుందని, దానికి అనుగుణంగా కేంద్రం ఆమోదం తెలపడం హర్షించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. గతంలోనే రక్షణశాఖ తమ ఆధీనంలోని 33 ఎకరాలను కేటాయించిందని, ఇప్పుడు మరో 150 ఎకరాలను కూడా అప్పగించేందుకు

..మిగతా 2 లో



## భారీగా సీఐల బదిలీలు

- హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్‌లో
- హైదరాబాద్ 63, సైబరాబాద్ 41
- సీపీ శ్రీనివాస్ రెడ్డి, సీపీ అవినాశ్ మహంతి ఉత్తర్వులు జారీ

**విశాలభారతి, హైదరాబాద్;**

హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్‌ల పరిధిలో భారీగా సీఐలకు స్థానచలనం జరిగింది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 63 మంది సీఐలు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీపీ శ్రీనివాస్‌రెడ్డి సీఐలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 41 మంది సీఐలను అవినాశ్ మహంతి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. ఇటీవల నగర పరిధిలో పోలీసులు ప్రభుత్వం బదిలీలు చేస్తున్న విషయం తెలిసిందే. రెండు రోజుల కింద రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 17 మంది ఇన్స్‌స్పెక్టర్‌లను బదిలీ చేస్తూ సీపీ తరుణ్ జోషి బదిలీ చేశారు.

# 195 మందితో బీజేపీ ఫస్ట్ లిస్ట్

- తెలంగాణ నుంచి 9 మంది
- లిస్ట్ లో మొత్తం 34 మంది మంత్రులు
- మోడీ వారణాసి నుంచే
- జాక్ పాట్ కొట్టిన ఈటల రాజేందర్



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల జాబితాపై ఇన్నాళ్ల సస్పెన్స్‌కి తెర దించుతూ బీజేపీ ఫస్ట్ లిస్ట్‌ని విడుదల చేసింది. 195 అభ్యర్థులతో కూడిన ఈ జాబితాని వినోద్ తావడే విడుదల చేశారు. ఈ లిస్ట్‌లో మొత్తం 34 మంది మంత్రులున్నారు. 57 మంది ఓబీసీలకు అవకాశమిచ్చింది హైకమాండ్. యువతకు 47 స్థానాలు కేటాయించినట్టు వినోద్ తావడే వెల్లడించారు. ఎస్సీలకు 27, ఎస్టీలకు 18 సీట్లు కేటాయించారు. మొత్తం అభ్యర్థుల్లో 28 మంది మహిళలకు అవకాశమిచ్చారు. బెంగాల్‌లో 20, మధ్యప్రదేశ్‌లో 24, గుజరాత్‌లో 15, రాజస్థాన్‌లో 15 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.

యూపీలో 51, కేరళలో 12 సీట్లు, తెలంగాణలో 9 సీట్లు, అసోంలో 11, ఝార్ఖండ్‌లో 11, ఛత్తీస్‌గఢ్‌లో 11, ఢిల్లీలో 5 సీట్లు, జమ్మూ కశ్మీర్‌లో 2, ఉత్తరాఖండ్‌లో, 2, అరుణాచల్ ప్రదేశ్‌లో, గోవాలో 1, త్రిపురలో 1, అండమాన్ నికోబార్‌లో 1, డామన్ డయ్యూలో 1 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. అరుణాచల్ ప్రదేశ్ నుంచి కిరణ్ రిజిజు బరిలోకి దిగనున్నారు. ఉత్తర ఢిల్లీ నుంచి మనోజ్ తివారి పోటీ చేయనున్నారు. గుజరాత్‌లోని పోర బందర్ నుంచి మన్‌సుఖ్ మాండవియ, అసోంలోని దిబ్రుఘర్ నుంచి శర్వానంద్ సోనోవాలా పోటీ చేస్తారని వినోద్ తావడే వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని ఉదంపూర్ నుంచి జితేంద్ర సింగ్ పోటీ చేయనున్నారు. త్రిసూర్ నుంచి సురేశ్ గోపీ, పథనం తిట్ట నుంచి ఏకే ఆంటోని బరిలోకి దిగనున్నారు. మధ్యప్రదేశ్‌లోని గుణ నియోజకవర్గం నుంచి జ్యోతిరాదిత్య సింధియా,

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
ఆదివారం, 03.03.2024 హైదరాబాద్


# మరో గ్యారంటీ

మొదటిపేజీ తరువాయి

చేయాలని సూచించారు. శనివారం సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం అడ్వైజర్‌వేం నరేందర్ రెడ్డి తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన మార్గదర్శకాలపై రివ్యూ చేశారు.

ఈ పథకంలో ఇంటి స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు. అందుకు సంబంధించిన గైడ్‌లైన్స్ రెడీ చేయాలని అధికారులకు సూచించారు. సీఎంతో పాటు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సమావేశంలో ఉన్నారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజా పాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ ముందుగా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. గత ప్రభుత్వం డబుల్ ఇండ్ల నిర్మాణంలో చేసిన తప్పులు జరగకుండా, అసలైన అర్హులకు లబ్ధి జరిగేలా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. ముందుగా ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేయాలని సూచనప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. విడతల వారీగా గూడు లేని నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం తమ ప్రభుత్వ సంకల్పమని సీఎం తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

సొంత జాగాలో ఇల్లు కట్టుకునే వారికి ఉపయోగపడేలా వివిధ రకాల ఇంటి నమూనాలు, డిజైన్లను తయారు చేయించాలని సీఎం సూచించారు. లబ్ధిదారులు సొంత ఇల్లు తనకు అనుగుణంగా నిర్మాణం చేపట్టినప్పటికీ తప్పనిసరిగా ఒక వంటగది, టాయిలెట్ ఉండేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణాలను పర్యవేక్షించే బాధ్యతలను వివిధ శాఖల్లో ఉన్న ఇంజనీరింగ్ విభాగాలకు అప్పగించాలని సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్ల అధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగాలకు ఈ బాధ్యతలను ఇవ్వాలని చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ పధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# అధికారం చేతుల్లో ఉంటే ఏమైనా చేస్తారు

మొదటిపేజీ తరువాయి

గతంలో పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 2,500 గజాల్లో కాలేజీ కోసం మల్లారెడ్డి రోడ్డు వేశారు. హెచ్ఎమ్‌డీఏ స్థలం ఆక్రమించి రోడ్డు వేశారని రేవంత్ రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో హెచ్ఎండీఏ స్థలం ఆక్రమణపై మేడ్చల్ కలెక్టర్ దృష్టి పెట్టారు. హెచ్ఎండీఏ లేఅవుట్ లో అక్రమంగా ఏర్పాటు చేసిన రోడ్డును తొలగించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో మల్లారెడ్డి కాలేజీ కోసం వేసిన రోడ్డును అధికారులు తాజాగా తొలగించారు. తాజాగా.. దీనిపై మల్లారెడ్డి స్పందించారు. తనను కావాలనే కొంతమంది టార్గెట్ చేశారని అన్నారు. ప్రభుత్వం తనపై రాజకీయ కక్ష సాధింపు చేస్తోందన్నారు. అధికారం వాళ్ల చేతుల్లో ఉంది కాబట్టి ఏమైనా చేస్తారన్నారు. హెచ్ఎండీఏ అధికారుల అనుమతి తీసుకునే అప్పట్లో కాలేజ్ కి రోడ్డు వేశామన్నారు. 2500 గజాల స్థలానికి ప్రత్యామ్నాయంగా స్థలాన్ని మున్సిపాలిటీకి ఇచ్చామన్నారు. కాలేజ్ రోడ్డు తొలగించడంతో 25 వేల మంది విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ట్రాఫిక్ సమస్య, విద్యార్థుల జీవితాల్ని దృష్టిలో పెట్టుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# టీఎస్ఆర్టీసీకి జాతీయ స్థాయి అవార్డులు

మొదటిపేజీ తరువాయి




ఇంధన సామర్థ్య నిర్వహణ మొఫిషిల్ విభాగంలో ప్రథమ బహుమతి, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని టీఎస్ఆర్టీసీ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరిలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు మరో ప్రథమ బహుమతిని ఆర్టీసీ సొంతం చేసుకుంది. ఐదు అవార్డులను న్యూఢిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది.టీఎస్ఆర్టీసీ 5 జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్దత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయని ఆయన అన్నారు. అవార్డులు వచ్చేలా కృషిచేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులను గెలుచుకోవడంతో ప్రజా రవాణా వ్యవస్థలో టీఎస్ఆర్టీసీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు చిహ్నమని ఆయన పేర్కొన్నారు.మరోవైపు కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకంతో ప్రయాణికుల రద్దీ మరింత ఎక్కువైంది. ఆర్టీసీ బస్సులు కిటకిటలాడుతున్నాయి. ఈ పథకానికి ముందు బస్సుల్లో సీట్ల భర్తీ నిష్పత్తిని తెలిపే ఓఆర్ (ఆక్యుపెన్సీ రేషియో) 6568 శాతం ఉంటే, ఇప్పుడు తరచూ 100 శాతం దాటేస్తోంది. గరిష్ఠంగా 114.28 శాతం ఓఆర్ నమోదవ్వడం గమనార్హం. ఇటీవల రాష్ట్రప్రభుత్వం 100 నూతన బస్సులను ప్రారంభించారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా మరిన్ని బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్

- గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి
- సెంటర్ల సొంత బిల్డింగ్స్‌కోసం ప్రపోజల్స్‌రెడీ చేయాలి
- చిన్నారులను ఆకర్షించేలా అంగన్ వాడీలకు మంచి డిజైన్లు
- దివ్యాంగులకు, విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల అమలు చేస్తం
- ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రభుత్వం స్పెషల్‌పాలసీ
- వుమెన్‌అండ్ చైల్డ్‌వెల్ఫేర్ రివ్యూలో సీఎం రేవంత్ రెడ్డి



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందించేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సీఎం ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పౌష్టికాహార లోపం, రక్తహీనతతో రాష్ట్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నట్లు ఎన్ హెచ్‌ఎఫ్‌ఎస్ వెల్లడించిన గణాంకాలు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. ఆరోగ్య ప్రమాణాలు పెరగాల్సింది పోయి, దిగజారడం సరైంది కాదని సీఎం అన్నారు. అందుకే అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అసలైన లబ్ధిదారులకు అందుతుందా.. లేదా పక్కాగా అధికారులు పర్యవేక్షించాలని సీఎం సూచించారు. కేవలం రికార్డుల్లో రాసుకొని పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు బయో మెట్రిక్ అమలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న 35 వేల అంగన్ వాడీ కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలు, వాటి పరిధిలో బయోమెట్రిక్ విధానం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆడిటింగ్ వీలుండేలా అన్ని రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచాలని చెప్పారు.

జీహెచ్ఎంసీ పరిధిలో జనాభాకు సరిపడే అంగన్వాడీ కేంద్రాలు లేనందున, మొబైల్ అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలనే చర్చ జరిగింది. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సీఎం సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆరు నెలలకోసారి ప్రత్యేక వారోత్సవం నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే శానిటరీ నాప్కిన్స్ వినియోగంపై బాలికలకు అవగాహన కల్పించి, నాప్కిన్స్ పంపిణీ చేయాలని చర్చ జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలతో శానిటరీ నాప్కిన్స్ తయారీ చేయించాలని, అందుకు అవసరమైన యూనిట్లు నెలకొల్పాలని ఆదేశించారు. విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు.

రాష్ట్రంలో ఉన్న వాటిలో ఇప్పటికే 12,315 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. వీటికి సొంత భవనాలను నిర్మించే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం నిధులను జోడించి మొదటి ప్రాధాన్యతగా అంగన్వాడీ భవన నిర్మాణాలు చేపడుతామని చెప్పారు. రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా ఒకే డిజైన్తో అంగన్వాడీ కేంద్రాల బ్రాండింగ్ ఉండాలని సీఎం పలు సూచనలు చేశారు. చూడగానే ఆకర్షించేలా అంగన్వాడీ కేంద్రాల భవనాలన్నింటికీ ప్రత్యేకంగా డిజైన్ చేయాలని చెప్పారు. దివ్యాంగులకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. చట్ట ప్రకారం ఉద్యోగాల్లో 4 శాతం, విద్యావకాశాల్లో 5 శాతం, అన్ని పథకాల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఫైలు సిద్ధం చేసి పంపించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో మరిన్ని వృద్ధాశ్రమాల ఏర్పాటుకు కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని చెప్పారు. ట్రాన్స్ జెండర్లకు వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని, గాంధీ, ఉస్మానియా హాస్పిటల్లోనే వారికి చికిత్సలు చేస్తున్నారనే చర్చ జరిగింది. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్ అన్నిట్లో ట్రాన్స్ జెండర్లకు వైద్య చికిత్సలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. శనివారం సచివాలయంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ, మాతా శిశు సంక్షేమ విభాగం డైరెక్టర్ క్రాంతి వెస్లీ, వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్జెండర్ల సంక్షేమ విభాగం శైలజ, సంబంధిత శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మా పదేండ్ల కష్టానికి ఫలితం దక్కింది

మొదటిపేజీ తరువాయి

ముందుకు రావడంతో స్కైవేల నిర్మాణానికి ఉన్న అన్ని అడ్డంకులు తొలగిపోయాయని కేటీఆర్ వెల్లడించారు. ఈ రెండు రూట్లలో రక్షణ శాఖ భూములు ఉండటం వల్ల ఇంతకాలం రోడ్ల విస్తరణ సాధ్యం కాకపోవడం, దశాబ్దాల పాటు ప్రభుత్వాలు ఫ్లైఓవర్ల నిర్మాణానికి చొరవ తీసుకోకపోవడంతో.. ప్రజలు ట్రాఫిక్ సమస్యతో ఇంతకాలం ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. అందుకే 2014 లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఈ రెండు మార్గాల్లో ఎలివేటెడ్ ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం అనేక కీలక ప్రణాళికలు రూపొందించామని, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు అన్ని నిరంతర సంప్రదింపులు జరిపామని తెలిపారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతి సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు.. తాను, ఇతర మంత్రులు, ఎంపీలు ఢిల్లీ పెద్దలను కలిసి వినతిపత్రాలు అందజేశామని, ప్రతి సందర్భంలో వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎలివేటెడ్ ఫ్లైఓవర్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అన్ని రకాల ప్రణాళికలను కేంద్ర ప్రభుత్వానికి పంపించామని, వారు లేవనెత్తిన ప్రశ్నలకు ఎప్పటికప్పుడు సమాధానాలు అందిస్తూ ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు.హైదరాబాద్‌లోని రక్షణ శాఖ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి మార్గం సుగమం కావడంతో ఇక ఆయా రూట్లలో వచ్చి వెళ్లే ప్రజలకు పూర్తిగా ట్రాఫిక్ కష్టాలు పూర్తిగా తీరిపోతాయని కేటీఆర్ సంతోషం వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు గత బీఆర్ఎస్ పదేళ్ల పాటు చేసిన పోరాటంలో భాగస్వాములైన అధికారులకు, యంత్రాంగానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఏ ఒక్కరి వల్లనో ఇది సాధ్యం కాలేదని, ఇది సమిష్టి విజయమని స్పష్టంచేశారు. ఎల్బీనగర్ తో పాటు.. ఇతర రూట్లలో ఇలాంటి అడ్డంకులు లేకపోవడంతో...గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. యుద్ధప్రాతిపదికన అనేక ఫ్లైఓవర్ల నిర్మాణాలు పూర్తిచేయగలిగామని గుర్తుచేశారు.తమ పాలనలో మెరుపు వేగంతో నిర్మించిన ఫ్లైఓవర్లు, అండర్ పాస్ ల వల్ల హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యలు శాశ్వతంగా తీరిపోయాయని కేటీఆర్ స్పష్టంచేశారు. తాజాగా జేబీఎస్ నుంచి శామీర్ పేట, ప్యారడైజ్ నుంచి కండ్లకోయ రూట్లలో రెండు ఫ్లై ఓవర్లకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించిన నేపథ్యంలో.. ఇక రాష్ట్ర ప్రభుత్వం వీటి నిర్మాణాలను అత్యధిక ప్రాధాన్యతా క్రమంలో పెట్టుకుని పనులు చేపట్టాలని కోరారు. దశాబ్దాల సమస్యకు పరిష్కారం లభించిన నేపథ్యంలో.. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఎలివేటెడ్ ఫ్లైఓవర్ల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. వీటి వల్ల హైదరాబాద్ నలుదిశలా విస్తరించడంతో పాటు.. ప్రతి రూట్ లోనూ ప్రగతి పథంలో దూసుకుపోవడానికి మార్గం సుగమమవుతుందని వెల్లడించారు. ఇన్నాళ్లకు తమ పోరాటాన్ని గుర్తించి దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వ పెద్దలకు కేటీఆర్ ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# ‘యాదాద్రి’ కాదు.. యాదగిరి గుట్టనే..

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కామెంట్
- ప్రభుత్వం త్వరలో జీవో ఇస్తుందని వెల్లడి
- నాలెడ్జ్‌లేని కేటీఆర్ గురించి మాట్లాడి వేస్ట్
- హరీశ్‌రావు కూడా బీజేపీలోకి వెళ్లడం ఖాయం
- కాళేశ్వరం చీఫ్‌డిజైనర్ మేడిగడ్డకు ఎందుకు పోలే?
- మీడియా చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**



‘యాదాద్రి’ కాదు.. ఇకపై యాదగిరి గుట్టనే’ అని ఆర్అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి పేరును యాదగిరి గుట్టగా మారుస్తూ త్వరలోనే జీవో ఇస్తామని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. కేటీఆర్ తండ్రి చాటు కొడుకు అంటూ సెటైర్లు వేశారు కోమటిరెడ్డి. నేను ఉద్యమాలు చేసి వచ్చానని, నాలెడ్జ్ లేని కేటీఆర్ గురించి మాట్లాడడం వేస్ట్ అంటూ చురకలు అంటించారు. ఫ్లోర్ లీడర్ ఇవ్వకపోతే హరీశ్‌రావు కూడా బీజేపీ లోకి పోతాడని, కాళేశ్వరం కట్టిన చీఫ్ డిజైనర్ కేసీఆర్ మేడిగడ్డ ఎందుకు పోలేదంటూ ఆయన ప్రశ్నలు వర్షం కురిపించారు. కాళేశ్వరం పనికిరాదని ఎన్డీఎస్ఏ రిపోర్ట్ ఇచ్చిందని, ప్రజలే కేసీఆర్ నీ నామరూపాలు లేకుండా చేశారన్నారు. ఎంపీ అభ్యర్థులపై ఇంటర్నల్ సర్వే జరుగుతోందని, భువనగిరి నుంచి పోటీ చేయమని రాహుల్ గాంధీకి చెప్పానని ఆయన వెల్లడించారు. భువనగిరి, ఖమ్మం, నల్గొండలో సౌత్ ఇండియాలో టాప్ మెజార్టీ వస్తుందని, మోడీ కంటే రాహుల్ గాంధీ ఎక్కువ మెజారిటీతో గెలుస్తారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# 195 మందితో బీజేపీ ఫస్ట్ లిస్ట్

మొదటిపేజీ తరువాయి

విదిశా నియోజకవర్గం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ పోటీ చేయనున్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి నుంచే బరిలోకి దిగనున్నారు. ఎప్పటిలాగే అమిత్ షా గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీ చేయనున్నారు. దాదాపు 15 రోజులుగా ఈ జాబితాపై మేధోమథనం చేస్తోంది అధిష్ఠానం. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జాబితాని పూర్తిగా పరిశీలించి ఆ తరవాత ఆమోద ముద్ర వేశారు. ఇప్పుడిదే లిస్ట్‌ని విడుదల చేశారు. ఈ సారి 370 స్థానాలు గెలుచుకోవాలన్న లక్ష్యంతో బరిలోకి దిగుతోంది బీజేపీ. అంతే కాదు. ఎన్డీఏ కూటమి 400 చోట్ల తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఫిబ్రవరి 29న రాత్రి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల తొలి జాబితాని ఫైనలైజ్ చేయడంపై చర్చించారు. అయితే..అంతకు ముందు క్షేత్రస్థాయిలో నుంచి ఒక్కో అభ్యర్థి గురించి ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంది బీజేపీ. ఇందుకు Namo Appని వినియోగించుకుంది. స్థానిక ఎంపీ పని తీరు ఎలా ఉందో చెప్పాలంటూ ఒపీనియన్ పోల్ పెట్టింది. అంతే కాదు. ఒక్కో ప్రాంతంలో ప్రజలకు ఎక్కువగా నచ్చిన ముగ్గురు నేతల పేర్లను సేకరించింది. స్థానిక ప్రజలకు ఆయా నేతలు ఏ మేరకు అందుబాటులో ఉంటున్నారు..? వాళ్ల పని తీరు ఎలా ఉంది..? అనే కోణాల్లో అభిప్రాయాలు సేకరించింది.



# ఆహారం పంపిణీ సంతృప్తినిస్తుంది

- టీఎన్జీవో హైదరాబాద్ ప్రెసిడెంట్ ముజీబ్
- ఎంఎన్ జే ఆస్పత్రిలో పేషెంట్ల అటెండర్లకు అన్నదానం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డా. ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో శనివారం ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్లో 500 నుంచి 600 ఇన్‌పేషెంట్ అటెండర్లకు ఆహార పంపిణీ చేశారు. ఎంఎన్‌జే హాస్పిటల్‌లో స్పెషల్‌గా నెలలో రెండు లేదా మూడు సార్లు పేదోళ్లకు ఆహారం అందజేయడం తనకు సంతృప్తినిస్తుందన్నారు. వారి ఆశీర్వాదం తనకు లభించినట్లు తాను ఆనందిస్తానని ముజీబ్‌మీడియాతో చెప్పారు. కుటుంబం, స్నేహితులు, యూనియన్ మెంబర్ల మద్దతు లేకుండా పని అసాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం నాయకులు పర్వతాలు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్‌రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కురాడి శ్రీనివాస్, మహమ్మద్ అబ్దుల్ ముజీబ్, సభ్యులు ఖలీద్ అహ్మద్, బొలిగిద్ద శంకర్, వైదిక్ శస్త్ర, ఎంఎన్‌జే ఆస్పత్రి యూనిట్ సెక్రటరీ బి. శివకుమార్, ట్రెజరర్ శేఖర్, జిల్లా ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, మిత్రులు ఉస్మాని అలీ ఉస్మానీ, రామకృష్ణారెడ్డి, రోహిత్ , హబీబ్ చావుష్ తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 7న గుంటూరుకు రేవంత్ రెడ్డి



- **తొలి సభకు షర్మిల, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి**
- **ప్రత్యేక హోదా, డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్**
- **తెలంగాణలో ఇచ్చిన హామీలు ఇచ్చే అవకాశం**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీలో మరో 40 రోజుల్లో శాసనసభ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రధాన రాజకీయ పార్టీల మధ్య మాటలు తూటాలు పేలుతున్నాయి. సభలు, సమావేశాలు, అభ్యర్థుల ఎంపిక, సీట్ల పంపకాలు వంటి విషయాలతో అధికార వైసీపీ, టీడీపీజనసేన పార్టీలు బిజీబిజీగా ఉన్నాయి. ఇక, ఆలస్యంగా ఎన్నికల రేసులోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా తమ సత్తా చాటేందుకు, రాష్ట్రంలో పార్టీకి పునర్వైభవాన్ని తెచ్చేందుకు గట్టిగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఏపీలో కాంగ్రెస్ పార్టీ కూడా వరుస సభలు నిర్వహించేందుకు రెడీ అయింది. ఇందులో భాగంగా మార్చి 7న గుంటూరులో జరగనున్న తొలి సభకు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కాబోతున్నారు. ఇటీవల వైసీపీ ప్రభుత్వం పై షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఏపీకి ప్రత్యేక హోదా, డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికలలో సత్తా చాటేందుకు కసరత్తు చేస్తోంది. అభ్యర్థుల ఎంపికతో పాటు రాష్ట్ర స్థాయి నేతలను ఎంపిక చేసేందుకు ప్రయత్నాలు మొదలుబెట్టింది. ఏపీలోనూ కర్ణాటక, తెలంగాణలలో ఇచ్చిన హామీల మాదిరిగా హామీలు ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం యోచిస్తోందని తెలుస్తోంది. రాబోయే వారం ఎన్నికల షెడ్యూల్ విడుదల అవకాశం ఉన్న నేపథ్యంలో మార్చి ఏడో తారీఖున గుంటూరులో కాంగ్రెస్ భారీ సభకు ఏర్పాటు చేస్తోంది. ఈ సభకు టీపీసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధమాయ్య, కాంగ్రెస్ కీలక నేతలు హాజరు కాబోతున్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గ్యారంటీలు, మేనిఫెస్టో ఈ సభలో ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రత్యేక హోదా తో పాటు పోలవరం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారని తెలుస్తోంది.

# ఏపీలో ఒక్క స్థానాన్ని కూడా ప్రకటించని బీజేపీ..!



- **ఎన్నికల సమరశంఖం మోగించిన బీజేపీ**
- **195 లోక్ సభ అభ్యర్థులతో తొలి జాబితా**
- **తెలంగాణలో తొమ్మిది స్థానాలకు అభ్యర్థుల ప్రకటన**
- **ఏపీలో వేచి చూసే ధోరణి టీడీపీ-జనసేన కూటమితో పొత్తు కుదిరే అవకాశం!**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, స్మృతి ఇరానీ, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాల పేర్లతో కూడిన లోక్ సభ ఎన్నికల అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ నేడు ప్రకటించింది. ఈ జాబితాలో 195 మందికి స్థానం కల్పించారు. 34 మంది కేంద్ర మంత్రులు మరోసారి టికెట్ దక్కించుకున్నారు. ఈ తొలి జాబితాలో వివిధ రాష్ట్రాల్లోని లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ.. తెలంగాణలో 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. అయితే, ఏపీలో ఒక్క స్థానాన్ని కూడా ప్రకటించలేదు. ఏపీలో విచిత్రమైన రాజకీయ పరిస్థితి నెలకొని ఉండడమే అందుకు కారణంగా భావిస్తున్నారు. జనసేన తమ భాగస్వామ్య పార్టీ అని బీజేపీ ఎప్పటి నుంచో చెబుతోంది. అదే సమయంలో టీడీపీజనసేన మధ్య పొత్తు కుదిరింది. ఈ పొత్తులోకి బీజేపీ వస్తుందా, రాదా? అనే అంశం ఇప్పటి దాకా అనిశ్చితి సృష్టించింది. ఇప్పుడు తొలి జాబితాలో ఏపీ అభ్యర్థులను ప్రకటించకపోవడం చూస్తుంటే టీడీపీజనసేనతో బీజేపీ పొత్తు కుదుర్చుకోవడంపై బీజేపీ వేచి చూసే ధోరణి కనబరుస్తోందని అర్థమవుతోంది. ఇవాళ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏపీ బీజేపీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ హాజరయ్యారు. పొత్తులపై ఆయన రాష్ట్ర నేతల అభిప్రాయాలు తీసుకున్నారు. అదే సమయంలో, ఏపీలో పొత్తు లేకుండా ఒంటరిగా ముందుకు వెళ్లడంపైనా చర్చించినట్టు తెలుస్తోంది. ఈ సమావేశంలో పాల్గొన్న కొందరు నేతలు పొత్తు లేకపోతే గెలిచే అవకాశాలు లేవని చెప్పగా, మరికొందరు నేతలు ఒంటరిగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపినట్టు సమాచారం. నేటి సమావేశంలో వెల్లడైన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏపీలో పొత్తుపై బీజేపీ హైకమాండ్ ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాతే ఏపీలో లోక్ సభ స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించనున్నట్టు అర్థమవుతోంది. టీడీపీ, జనసేనలతో చర్చించి సీట్ల సర్దుబాటు చేసుకుని, ఆ తర్వాతే ఏపీ అభ్యర్థుల జాబితా ప్రకటించాలన్నది కమలనాథుల ఆలోచనగా తెలుస్తోంది. ఇప్పటికే టీడీపీజనసేన సీట్ల పంపకంపై ఓ ప్రకటన చేశాయి. పొత్తులో భాగంగా జనసేనకు 3 ఎంపీ సీట్లు ఇస్తున్నట్టు టీడీపీ ప్రకటించింది. ఏపీలో 25 ఎంపీ స్థానాలు ఉండగా, ఒకవేళ బీజేపీతో పొత్తు కుదిరితే.. టీడీపీ ఎన్ని స్థానాలు తీసుకుంటుంది? బీజేపీకి ఎన్ని స్థానాలు కేటాయిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో, రెండో జాబితాలో జనసేనకు మరి కొన్ని ఎంపీ స్థానాలు ఇస్తారా? అనే దానిపైనా స్పష్టత రావాల్సి ఉంది. టీడీపీజనసేన కూటమితో బీజేపీ పొత్తు కుదిరితే ఈ ప్రశ్నలకు సమాధానాలు లభిస్తాయి.



# మల్లన్న భక్తులకు గుడ్ న్యూస్

- **రాత్రి వేళల్లో వాహనాల రాకపోకలకు అనుమతి**
- **11వ తేదీ వరకు భక్తులకు అనుమతి**
- **మల్లన్న బ్రహ్మోత్సవాలను వీక్షించే సడలింపు**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** తెలుగు రాష్ట్రాలలో ఇది ప్రసిద్ధ శైవ క్షేత్రం. హరహర మహదేవ శంభో శంకరా అంటూ భక్తుల గొంతులతో మారుమ్రోగుతూ నల్లమల అడవులలో కొండగుట్టలమధ్య గల శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం పవిత్ర క్షేత్రం. మెలికలు తిరుగుతూ, లోయలు దాటుతూ దట్టమైన అరణ్యాల మధ్య భక్తజనులను బ్రోచేందుకు వెలసిన పరమేశ్వరుని దివ్యధామం ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఇది ఒకటి. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటి తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ శైలం. ఈ క్షేత్రంలో స్వామివారు మల్లికార్జునుడిగా... అమ్మవారు భ్రమరంభ దేవిగా భక్తులతో పూజలను అందుకుంటున్నారు. దట్టమైన నల్లమల అడవుల్లో ఉన్న ఈ క్షేత్రానికి వెళ్ళడానికి కొన్ని నియమ నిబంధనలు ఉంటాయి. నల్లమల అడవులలో కొండ గుట్టల మధ్య గల శ్రీ గిరిని అధిరోహించి స్వామివారు, అమ్మవార్లను దర్శించుకోవాలంటే దట్టమైన నల్లమల అరణ్యం మధ్య లోయలు, మెలికలు తిరుగుతూ ఉండే రహదారిమీద ప్రయాణించాల్సిందే. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా హరహర మహదేవ శంభో శంకరా అంటూ మల్లన్న దర్శనం కోసం వెళ్లే భక్తులకు గుడ్ న్యుస్ చెప్పారు అటవీ శాఖ అధికారులు. శ్రీశైల మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాత్రి సమయంలో కూడా అడవిలో వాహనాలు ప్రయాణించడానికి అనుమతిని ఇస్తున్నట్లు దోర్నాల అటవీ శాఖ అధికారి తెలిపారు. మార్చి 1 వ తేదీ నుంచి 11వ తేదీ వరకు భక్తులు రాత్రి వేళల్లో ప్రయాణించి శ్రీశైలం క్షేత్రాన్ని చేరుకోవచ్చు అని చెప్పారు. మహా శివరాత్రి పర్వదినంతో పాటు.. మల్లన్న బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు వెళ్లే భక్తులకు ఈ సడలింపు ఎంతో ఊరటనిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఏకైక ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీ శైలం. పెద్దదోర్నాల శ్రీశైలం నల్లమల రహదారి పులుల అభయారణ్యం పరిధిలో ఉంది. కనుక ఈ క్షేత్రానికి వెళ్లే భక్తులకు రాకపోకల విషయంలో కొన్ని నియమ నిబంధనలు పాటించాలి. రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ అటవీ ప్రాంతంలో ఉన్న ఈ రోడ్డుని క్లోజ్ చేస్తారు. రహదారిపై వాహనాల రాకపోకలను పెద్దదోర్నాల అటవీ శాఖ చెక్‌పోస్ట్ వద్దే నిలిపివేస్తారు. అయితే బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా రాత్రి కూడా ఈ రహదారిపై ప్రయాణించే అవకాశాన్ని కల్పించారు.





# కాకరేపుతోన్న ప్రొద్దుటూరు పాలిటిక్స్

- **వాలంటీర్లకు, టీడీపీ ఇన్‌ఛార్జ్ ప్రవీణ్‌కు మధ్య ఫైట్**
- **రంగస్థలం సినిమా చూపిస్తామంటూ వాల్లంటర్లు కౌంటర్**
- **ప్రవీణ్ రెడ్డికి ఎమ్మెల్యే రాచమల్లు వార్నింగ్**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** అంకుశం వర్సెస్ రంగస్థలం..ఇదేదో సినిమా ఫైట్ కాదు..ప్రొద్దుటూరులో వాలంటీర్లకు, టీడీపీ ఇన్‌ఛార్జ్ ప్రవీణ్‌కు మధ్య నడుస్తున్న ఫైట్.. వాలంటీర్లకు అంకుశం సినిమా చూపిస్తానంటూ ప్రవీణ్‌రెడ్డి వార్నింగ్ ఇస్తే.. మేమే మీకు రంగస్థలం సినిమా చూపిస్తామంటూ వాల్లంటర్లు కౌంటర్ ఇచ్చారు. ఇప్పుడు ఈ వివాదం రాజకీయ రంగు పులుముకుంది. కడపజిల్లా ప్రొద్దుటూరులో టీడీపీ ఇన్‌ఛార్జ్ ప్రవీణ్‌రెడ్డి వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. టీడీపీకి ఓటు వేస్తే ప్రభుత్వ పథకాలన్నీ ఆగిపోతాయంటూ వాలంటీర్లు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వస్తే వాలంటీర్లను అంకుశం సినిమాలో రాంరెడ్డిని కొట్టినట్లు కొడుతూ ఊరేగిస్తామన్నారు. ఈ వ్యాఖ్యలపై వాలంటీర్లు మండిపడుతూ ధర్నాకు దిగారు. ఆయన అంకుశం సినిమా చూపిస్తే.. తాము రంగస్థలం చూపిస్తామని గట్టి కౌంటర్ ఇచ్చారు వాలంటీర్లు. ఈ వ్యవహారం కాస్తా పొలిటికల్ టర్న్ తీసుకుంది. ప్రవీణ్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు ప్రొద్దుటూరు వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు. వాలంటీర్లను టచ్ చేస్తే ప్రవీణ్‌రెడ్డి సంగతేంటో చూస్తామని వార్నింగ్ ఇచ్చారాయన. ముగ్గురు పెళ్లాలను మార్చి, మూడు జెండాలతో జతకట్టేవ్యక్తి కూడా.. వాలంటీర్ల గురించి మాట్లాడుతారంటూ మండిపడ్డారు. వాలంటీర్ వ్యవస్థను చూసి భయపడే ఇలా మాట్లాడుతున్నారని చెప్పారు. ప్రవీణ్‌రెడ్డి వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని.. లేదంటే తమ సత్తా ఏంటో ప్రవీణ్‌కు చూపిస్తామన్నారు వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు. అటు 70 శాతం మంది వాలంటీర్లు చాలా భాగా పనిచేస్తున్నారని, 30 శాతం మంది మాత్రమే వైసీపీ కార్యకర్తలుగా పనిచేస్తున్నారని విమర్శించారు. తానూ 30 శాతం మందిని మాత్రమే అన్నానని, క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు ప్రవీణ్‌రెడ్డి. మొత్తానికి ప్రవీణ్‌రెడ్డి వ్యాఖ్యలు ప్రొద్దుటూరులో రాజకీయ దుమారం రేపుతోంది. మరి ఈ వ్యవహారం ఎక్కడికి tదారితీస్తుందో చూడాలి.

# వైసీపీ 9వ జాబితా విడుదల



- **మంగళగిరి అభ్యర్థి మార్పు**
- **మురుగుడు లావణ్య పేరుని ప్రకటించిన అధిష్టానం**
- **2019 మంగళగిరి నుంచి గెలిచిన ఆర్కే**
- **నెల్లూరు ఎంపీగా విజయసాయి రెడ్డి**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వైఎస్సార్‌సీపీకి సంబంధించి.. ఎన్నికలకు సమన్వయకర్తలు 9వ జాబితాను విడుదల చేసింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై పోటీచేసే మంగళగిరి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్‌ను మార్చేసింది. గంజి చిరంజీవి స్థానంలో మురుగుడు లావణ్య పేరుని అధిష్టానం ప్రకటించింది. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కోడలు లావణ్య. డిసెంబరు 11న సిటింగ్ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిని తప్పించి చిరంజీవిని సమన్వయకర్తగా నియమించారు. ఆ రోజునే ఆర్కే పార్టీకి, ఎమ్మెల్యే పదవికీ రాజీనామా చేశారు. 2014లో చిరంజీవి టీడీపీ అభ్యర్థిగా ఆర్కేపై పోటీ చేసి ఓడిపోయారు. 2019లో మంగళగిరిలో లోకేష్ పోటీ చేయగా.. గంజి చిరంజీవి మద్దతు ఇచ్చారు. ఆ తర్వాత చిరంజీవి వైఎస్సార్‌సీపీలోకి వెళ్లారు. మంగళగిరి ఇంఛార్జ్ పదవి ఇవ్వడంతో చిరంజీవి పోటీ చేయడం ఖాయమని భావించారు. ఇంతలోనే మళ్లీ చిరంజీవిని పక్కన పెట్టారు. కొత్త అభ్యర్థిని తెరపైకి తీసుకొచ్చారు. మరి గంజి చిరంజీవి పరిస్థితి ఏంటి అనే చర్చ జరుగుతోంది. ఆయన వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతారా.. కొత్త సమన్వయకర్తకు సహకరిస్తారా అన్నది చూడాలి. మురుగుడు లావణ్య ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన సమయంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల కూడా ఉన్నారు.. గంజి చిరంజీవి మాత్రం అక్కడ కనిపించలేదు. మొత్తానికి మంగళగిరి రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా విజయసాయి రెడ్డి పేరును వైఎస్సార్‌సీపీ అధిష్టానం ప్రకటించింది. వాస్తవానికి నెల్లూరు లోకసభ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని పోటీ చేయించాలని వైఎస్సార్‌సీపీ భావించింది.. కానీ ఆయన పార్టీ వదిలి వెళ్లిపోయారు. మరోవైపు సీనియర్ ఎమ్మెల్యేలు ఆనం రాంనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పార్టీనీ వీడి టీడీపీలోకి వెళ్లారు. వారిపై అనర్హత వేటూ పడింది. నెల్లూరు లోకసభ పరిధిలోకొచ్చే కందుకూరులో ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని తప్పించి కొత్త అభ్యర్థిని తీసుకువచ్చారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా



- **తిరుపతిలో కాంగ్రెస్ న్యాయసాధన సభ**
- **తిరుపతి తారకరామావు స్టేడియం వేదికగా సభ**
- **సచిన్ పైలెట్ సంచలన వ్యాఖ్యలు**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** తిరుపతిలో కాంగ్రెస్ న్యాయసాధన సభ ప్రత్యేక హోదా డిక్లరేషన్ ఎజెండాగానే సాగింది. పోరాడుదాం సాధిద్దాం నిర్మిద్దాం నినాదంతో తిరుపతి తారకరామా స్టేడియం వేదికగా సభ నడిచింది. ఏఐసిసి జనరల్ సెక్రెటరీ సచిన్ పైలెట్, ఏపీసీసీ చీఫ్ షర్మిల, మాజీ కేంద్ర మంత్రి చింతమోహన్, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణతో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ న్యాయ సాధన సభలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ హలో సచిన్ పైలట్ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. తండ్రి రాజేష్ పైలట్ కు ఆంధ్రప్రదేశ్ తో ప్రత్యేక అనుబంధాన్ని పంచుకున్న సచిన్ పైలెట్.. లోక్‌సభ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో ప్రధానమైనవన్నారు. 10 ఏళ్ల క్రితం మన్మోహన్ సింగ్ ఇచ్చిన ప్రత్యేకహోదా హామీ బీజేపీ తుంగలో తొక్కిందని మండిపడ్డారు. ప్రణాళిక సంఘం, మంత్రిమండలి ఆమోదించిన ప్రత్యేకహోదాను బీజేపీ అమలు చేయలేదన్నారు సచిన్ పైలెట్ ధ్వజమెత్తారు. 10 ఏళ్లుగా కేంద్రంలో పూర్తి మెజారిటీతో బీజేపీ అధికారంలో ఉన్న ప్రత్యేక హోదా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీకి ప్రాతినిధ్యం లేదు కాబట్టే బీజేపీ మోదీ హోదాపై అమలు చేయటం లేదన్నారు సచిన్ పైలట్. 10 ఏళ్లలో మోదీ దేశంలో సంక్షేమం, అభివద్ధి పట్టించుకోలేదని రైతులు, పేదలకు ఎలాంటి సంక్షేమం అమలు చేయలేదన్నారు. బీజేపీ అమలు చేయని ప్లత్యేకహోదాను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటి నిర్ణయంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు సచిన్ పైలెట్. రాష్ట్ర వాటాల కోసం కేంద్రంపై డిల్లీలో పోరాటాలు చేయాల్సి వస్తోందని కేరళ, కర్ణాటక ముఖ్యమంత్రులు పోరాటాలు చేశారన్నారు. ఏపీ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేయలేదన్న సచిన్ పైలెట్.. ప్రత్యేక హోదా కోసం కొత్త పీసీసీ నాయకత్వంలో రాష్ట్రంలో బలంగా పోరాటం చేస్తుందన్నారు. ప్రత్యేకహోదా రాష్ట్ర ప్రజల హక్కు అన్నారు సచిన్ పైలెట్.

# వైసీపీ మ్యానిఫెస్టోకు ముహూర్తం ఫిక్స్



- **విజయసాయి రెడ్డి కీలక ప్రకటన**
- **టీడీపీ నేతల్లో మొదలైన కలవరం**
- **మార్చి 10న మ్యానిఫెస్టో ప్రకటించే అవకాశం**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వైఎస్‌ఆర్‌సీపీ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదలకు ముహూర్తం ఖరారు చేసింది. ఈవిషయాన్ని రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాలు రోజురోజుకు కాదు పూటపూటకు మారిపోతున్నాయి. నిన్న టీడీపీలో ఉన్న నాయకులు వైసీపీలో చేరుతుంటే.. వైసీపీని వీడి టీడీపీ కండువా కప్పుకుంటున్నారు కొందరు నేతలు. ఇదిలా ఉంటే అభ్యర్థుల జాబితా టీడీపీ నేతల్లో కాస్త కలవరపెడుతోంది. ఇదే అదనుగా భావించిన వైఎస్ఆర్‌సీపీ మ్యానిఫెస్టోపై కసరత్తు చేస్తోంది. మొన్న సీఎం వైఎస్ జగన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మ్యానిఫెస్టోపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ మేరకు మ్యానిఫెస్టో సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే మూడు ప్రాంతాల్లో సిద్ధం సభలను ఏర్పాటు చేసిన సీఎం వైఎస్ జగన్ నాలుగో సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. బాపట్ల జిల్లా మేదరమిట్లలో జరిగే సిద్ధం భారీ బహిరంగ సభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఎంపీ విజయసాయి రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఈ సభలోనే వైసీపీ రూపొందించిన కొత్త మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నట్లు తాజాగా మీడియాకు వివరించారు. ఈ క్రమంలోనే సిద్ధం సభకు సంబంధించిన పోస్టర్ కూడా విడుదల చేశారు. మార్చి 10న జరిగే మేదరమిట్ల సభలో దాదాపు 15లక్షల మంది వైసీపీ కార్యకర్తలు పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించినట్లు చెబుతున్నారు. దీనికి తగ్గ అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. గత నాలుగు సంవత్సరాల 10 నెలల్లో ఏం చేశారు.. రాబోయే ఎన్నికల్లో మరోసారి అవకాశం ఇస్తే ఏం చేయబోతున్నారన్న దానిపై సీఎం జగన్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారన్నారు. బీసీలకు సీఎం జగన్ అధిక ప్రాధాన్యం ఇచ్చారని, టీడీపీ ఎప్పుడూ బీసీలకు టికెట్లు ఇవ్వలేదని విమర్శించారు. మార్చి 10న ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని కూడా ఈ సందర్భంగా చెప్పారు. టీడీపీ కూడా ఇప్పటికే సూపర్ సిక్స్ అంటూ కొన్ని పథకాలను వెల్లడించింది. అయితే టీడీపీ ప్రవేశపెట్టినవి వైసీపీ ప్రవేశపెట్టబోయేవి ఒకేలా ఉంటాయా భిన్నంగా ఉంటాయా అన్నది ఆసక్తికరంగా మారింది.



# నేను కన్నెర్ర చేస్తే ఇంట్లోంచి బయటికి రాలేరు

- **కోడెల శివప్రసాద్ ను తలచుకుని భావోద్వేగాలకు గురైన చంద్రబాబు**
- **పల్నాడు జిల్లా దాచేపల్లిలో రా కదలిరా సభ**
- **పల్నాటి పులి కోడెల శివప్రసాద్ అంటూ స్మరించుకున్న చంద్రబాబు**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** పల్నాడు జిల్లా దాచేపల్లి సభలో టీడీపీ అధినేత చంద్రబాబు ఓ దశలో భావోద్వేగాలతో ప్రసంగించారు. ఇక్కడికి వచ్చాన తన మనసెందుకో భారంగా ఉందని అన్నారు. ఇక్కడ తన ప్రాణ సమానులైన టీడీపీ నేతలు, తెలుగు తమ్ముళ్లను పోగొట్టుకున్నాని తెలిపారు. ఈ సందర్భంగా దివంగత నేత కోడెల శివప్రసాద్ ను చంద్రబాబు స్మరించుకున్నారు. పల్నాటి పులి అని మనమంతా పిలుచుకునే కోడెల శివప్రసాద్ ను మానసికంగా వేధించి, ఇబ్బంది పెట్టి చివరికి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జెండా కోసం ఇక్కడ ఎంతోమంది బలైపోయారని తెలిపారు. జై జగన్ అంటే వదిలేస్తామని చెబితే, నా ప్రాణం పోయినా ఆ మాట అనను అంటూ కార్యకర్త చంద్రయ్య ప్రాణత్యాగం చేశాడని, అలాంటి కార్యకర్తను నా జీవితంలో మర్చిపోలేనని చంద్రబాబు పేర్కొన్నారు. చంద్రయ్య అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశానని గుర్తుచేసుకున్నారు. చంద్రయ్య ఎలా మరణించాడో నా శరీరంలోని ప్రతి అణువు గుర్తుచేస్తుంది. ఖబడ్దార్, గుర్తుపెట్టుకోండి. నేను కన్నెర్ర చేస్తే మీరు ఇంట్లోంచి బయటికి రాలేరు అని హెచ్చరించారు. జంగమహేశ్వరంలో ప్రాణాలు తీస్తారని తెలిసినా జెండా వదలని జల్లయ్య, పెద గార్లపాడులో పురంశెట్టి అంకులు, పోలీసు విచారణ పేరుతో హత్య చేయించిన అంబాపురంకు చెందిన దోమతోటి విక్రమ్, హైదరాబాద్ లో ఉన్న అనిల్ ను విచారణ పేరుతో పిలిపించి చంపేశారు. నరసరావుపేటలో వక్ఫ్ బోర్డు ఆస్తుల కోసం పోరాడిన మైనారిటీ సోదరుడు ఇబ్రహీం... వీళ్లని తాను మర్చిపోనని అన్నారు. పల్నాడు జిల్లాలో 30 మందిని పొట్టనబెట్టుకున్నారు. నరహంతకులను వదిలిపెట్టేది లేద.. మర్యాదకు మర్యాద. దెబ్బకు దెబ్బ ఉంటుందని గుర్తుపెట్టుకోవాలని అని స్పష్టం చేశారు. ప్రత్తిపాటి శరత్ ను ఏ తప్పు చేయకుండా అరెస్ట్ చేశారు. జగన్ నువ్వు చేసిన నేరాలు, ఘోరాలకు నిన్ను ఎన్ని సంవత్సరాలు జైల్లో పెట్టాలి? ఈ జీవితం చాలదు నీకు శాశ్వతంగా జైలుశిక్ష పడితే తప్ప నీ తప్పులకు శిక్ష సరిపోదు అని అన్నారు. కుర్చీని మడిచినట్టు మడిచి నిన్ను కూడా మీ ఊరికి పంపిస్తా అని హెచ్చరించారు. సిద్ధం సిద్ధం అంటున్నాడు. దేనికి సిద్ధం.. ఓడిపోవడానికి సిద్ధం. నువ్వు సీటు ఇస్తానంటే వద్దని పారిపోతున్నారుఅని ఎద్దేవా చేశారు.

# పవన్‌కి హరిరామ జోగయ్య మరో లేఖ



- **రాష్ట్రాధికారంలో పవన్ భాగస్వామి అయ్యే వరకు పోరాటం**
- **చచ్చేంతవరకూ జనసేనలోనే ఉంటాను**
- **లేఖలో వివరించిన 13 అంశాలు**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కి కాపు సంక్షేమ సేన అధ్యక్షులు, మాజీ మంత్రి హరిరామ జోగయ్య ఇవాళ మరోసారి లేఖ రాశారు. తాను చచ్చేంతవరకూ జనసేనలో ఉంటానని నిన్నటి లేఖలో చెప్పిన జోగయ్య.. పవన్ కల్యాణ్ రాష్ట్రాధికారంలో భాగస్వామి అయ్యేంత వరకూ తన పోరాటం ఆగదని చెప్పారు. తనకు కావాలసిందల్లా పవన్ రాజకీయ ఎదుగుదల.. కాపులు రాజ్యాధికారం దక్కించుకోవాలనే ఆకాంక్ష అని ఇవాల్టి లేఖలో రాశారు. చంద్రబాబు భవిష్యత్తును మాత్రమే కోరుకునే కొంతమంది జనసేన నాయకులు.. తనను జనసేన అధికార ప్రతినిధుల ముసుగులో విమర్శిస్తున్నారని మండిపడ్డారు. తన చర్యలను తప్పుబట్టేవారు జనసేన గొడుగులో ఉన్న తెలుగుదేశం కోవర్టులని విమర్శించారు జోగయ్య. గతంలో భీమవరం నుంచి పవన్ పోటీచేసి తప్పుచేశారన్న హరిరామజోగయ్య.. పవన్ ఓటమికి రాజకీయ అనుభవం లేని ఇద్దరి కుర్రాళ్ల సలహానే కారణమన్నారు. భీమవరంపిఠాపురంలో ఈసారి పవన్ పోటీపై లాభనష్టాలను విశ్లేషించారు జోగయ్య. భీమవరం నుంచి పవన్ పోటీ చేస్తే ఆరు అంశాలు కలిసొస్తాయన్న జోగయ్య.. నష్టపరిచే అంశాలు 13 వెల్లడించారు. అలాగే పిఠాపురం నుంచి పవన్ పోటీ చేస్తే ఐదు అంశాలు కలిసొస్తాయన్న జోగయ్య.. 13 నష్టపరిచే అంశాలను లేఖ ద్వారా తెలిపారు.

# పవన్ కళ్యాణ్‌పై పోటీకి కీలక నేత

- **మాస్టర్ ప్లాన్ వేసిన సీఎం జగన్**
- **పవన్ పై పోటీచేయనున్న ముద్రగడ పద్మనాభం?**
- **టీడీపీలో చేర్చుకునేందుకు ప్రయత్నాలు**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే.. అభ్యర్థులను ప్రకటించిన అధికార పార్టీ వైఎస్సార్‌సీపీ.. పలు స్థానాల్లో అభ్యర్థులను మార్చే యోచనలో ఉందన్న వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వై నాట్ 175 లక్ష్యంతో బరిలో దిగుతున్న జగన్.. ప్రతిపక్ష పార్టీలకు గట్టి పోటీని ఇచ్చే గెలుపు గుర్రాలనే అభ్యర్థులుగా ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలోనే.. కొన్ని స్థానాల్లో బలమైన అభ్యర్థులను ప్రకటించినప్పటికీ.. మారుతున్న సమీకరణాలను బట్టి జగన్ కూడా వ్యూహాలకు పదును పెడుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే.. తెలుగు దేశం, జనసేన పార్టీలు పొత్తుతో ఎన్నికల్లో దిగుతుండగా.. అభ్యర్థుల తొలి జాబితాను కూడా వదిలారు. అయితే.. ఏపీలో ప్రధానంగా ఆయా సామాజిక వర్గాల ఓటర్లను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులను ప్రకటిస్తున్న నేపథ్యంలో.. అత్యధిక స్థాయిలో ఉన్న కాపు ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు అన్ని పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. కాపు ఓట్లను కూడగట్టుకునేందుకు జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ కూడా ఆ దిశగా అడుగులు వేస్తున్నట్టు సమాచారం. ఇందులో భాగంగానే.. పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. కాగా.. పవన్ కళ్యాణ్‌కు గట్టి పోటీ ఇచ్చేందుకు.. కాపు సామాజిక వర్గం మద్దతు ఎక్కువగా ఉన్న.. కాపు జేఏసీ నేత ముద్రగడ పద్మనాభంను రంగంలోకి దించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. అయితే.. గతంలో ముద్రగడను జనసేనలో చేర్చుకునేందుకు మంతనాలు జరిగాయి. అదే సమయంలో.. టీడీపీ, వైసీపీ కూడా ఆయనను చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేశాయి. అయితే.. ఆయన మాత్రం వైసీపీలో చేరేది లేదని.. అవసరమైతే జనసేన, టీడీపీలో ఏదో ఒక పార్టీలో చేరతానంటూ సంచలన స్టేట్ మెంట్ కూడా ఇచ్చారు. అయితే.. ఇప్పుడు జగన్ పన్నిన వ్యూహంతో సమీకరణాలు మారిపోయాయని.. పవన్ కళ్యాణ్ మీద పోటీకి ముద్రగడను దింపేందుకు వైసీపీ మంతనాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఇప్పటికే పిఠాపురం వైసీపీ ఇంఛార్జ్‌గా వంగ గీతను ప్రకటించగా.. పవన్ కళ్యాణ్ పోటీ చేస్తుండటంతో గట్టిపోటీ ఉంటుందని, ముద్రగడ లాంటి బలమైన కాపు నేత అయితేనే ఓడించగలమని భావించిన పార్టీ ఆ దిశగా కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే మంతనాలు పూర్తయ్యాయని.. ఇక వైసీపీలో చేరిక మాత్రమే మిగిలిందన్న వార్తలు ఊపందుకున్నాయి.

# శాటిలైట్ టౌన్‌షిప్.. రియల్ బూస్టప్



## నగరంలో తెరమీదకు శాటిలైట్ టౌన్‌షిప్ విధానం

## సిటీ నలువైపులా ఏర్పాటు చేసేందుకు కొత్త సర్కార్ సన్నాహాలు

## అమాంతంగా పెరుగుతున్న ధరలకు కళ్లెం

**హైదరాబాద్ సిటీ రోజురోజుకు విస్తరిస్తోంది. ఇప్పటికే నగర జనాభా కోటిన్నర దాటింది. దేశంలోని అన్ని మెట్రో నగరాలకు సమానంగా అభివృద్ధి చెందుతున్నది. పెరుగుతున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో నగరంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు ఎక్కువ మంది ప్రాధాన్యతనిస్తున్నారు. దీంతో ఏటా వలస వచ్చేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ అంటేనే కేవలం వెస్ట్ సిటీయే అన్నట్లుగా జరిగిన డెవలప్ మెంట్ జరిగింది. దీంతో ఆ ప్రాంతాల పేరు చెప్పకుని రియల్ ధరలు అసాధారణరీతిలో పెరిగాయి. దీంతో సామాన్యుడి సొంతింటి కల నానాటికి భారమైపోతున్న తరుణంలో... అసాధారణంగా మారిన సిటీ రియల్ ఎస్టేట్‌ను స్ట్రీమ్ లైన్ చేసే క్రమంలో నగరం నలువైపులా అభివృద్ధి, పరిశ్రమలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలను విస్తరించేలా సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త ప్రణాళికలను అమలు చేస్తున్నారు. నగరాన్ని నలువైపులా విస్తరించేందుకు ఇన్నాళ్లు అటకెక్కిన శాటిలైట్ టౌన్ షిప్ ప్రాజెక్టును మరోసారి తెర మీదకు తీసుకువచ్చారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రద్దీగా మారుతున్న ప్రధాన సమస్యలకు పరిష్కారంగా, జనాభా ఒకే చోట కేంద్రీకృతం కావడం వలన వచ్చే పర్యావరణ ప్రతికూల అంశాలకు చెక్ పెట్టడమే లక్ష్యంగా అన్ని వైపులా పట్టణీకరించాలని సరికొత్త నగరాలను అభివృద్ధి చేయనున్నారు. అర్బనైజేషన్ శరవేగంతో విస్తరిస్తున్న క్రమంలో అందరికీ సొంతిళ్లు తప్పనిసరి అంశంగా మారింది. దీంతో తగ్గిపోతున్న భూములకు పరిష్కారంగా రాకెట్ వేగంతో పెరుగుతున్న రియాలిటీ ధరలకు చెక్ పెట్టే ప్రధానాస్త్రాలు శాటిలైట్ టౌన్‌షిప్‌లూ మారనున్నాయి.**

**విశాలభారతి, హైదరాబాద్ :**

పెరుగుతున్న జన సాంద్రత, అంతకు మించిన ట్రాఫిక్, మెరుగైన మౌలిక వసతులు హైదరాబాద్ నగరానికి అత్యంత ఇబ్బందికరంగా మారుతున్నాయి. దీంతో హైదరాబాద్‌పై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుంటే... సామాన్యుడు కొనలేని స్థాయిలో రియల్ ఎస్టేట్ రంగంలో ధరలు పెరుగుతున్నాయి. ఈ కారణంగా అందరికీ సొంతిళ్లు కలగానే ప్రమాదంగా మారితే... రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలకు విఘాతం కలిగించే అవకాశం ఉంటుంది. ఇవే అంశాలు హైదరాబాద్ నగర పరిధిని విస్తరించేలా చేస్తోంది. నగరం నలువైపుల ఇప్పటికే ఏర్పాటైన పారిశ్రామికవాడలతో స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నప్పటికీ.. కోర్ సిటీలో రెసిడెన్షియల్ ప్రాజెక్టులకు డిమాండ్ పెరుగుతూనే ఉంది. దీంతో విస్తరించిన నగర జనాభా కోర్ సిటీకి పరిమితం చేయకుండా ఉమ్మడి రాష్ట్రంలోనే శాటిలైట్ టౌన్ షిప్‌లను అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రణాళికలను రూపొందించింది. 350కిపైగా కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న అవుటర్ రింగు రోడ్డును ప్రామాణికంగా చేసుకుని టౌన్ షిఫ్ విధానాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. గడిచిన పదేళ్ల కాలంలో ఈ ప్రణాళికలు కాగితాలకే పరిమితం కాగా, నగరాభివృద్ధి ఎంతగానో ఉపయోగపడే ప్రాజెక్టులను రేవంత్ సర్కార్ తెర మీదకు తీసుకువచ్చింది. పెరుగుతున్న వాహనాల రద్దీ, పొంచి ఉన్న జన సాంద్రత, మెరుగైన మౌలిక వసతుల కల్పనయే లక్ష్యంగా ప్రభుత్వం వినూత్న ఆలోచనలకు పదును పెట్టింది. శాటిలైట్ టౌన్‌షిప్‌లకు ప్రణాళికలను రచిస్తూనే నగరం నలువైపులా పారిశ్రామిక వాడలు, ఇండస్ట్రీ విలేజ్‌లను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. హైదరాబాద్ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని నగరం చుట్టూ శాటిలైట్ టౌన్‌షిప్స్ ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తుంది. హైదరాబాద్ నగర జనాభా ఇప్పటికే కోటిన్నరకు చేరింది. ఈ సంఖ్య నానాటికి పెరుగుతూనే ఉండగా... 2030 నాటికి కనీసం 2.5 కోట్లకు చేరుతుందనే అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలో అందరికీ నివాస సదుపాయాలను కల్పించడం ప్రభుత్వానికి మరింత ఇబ్బందికరంగా మారుతుంది. ఈ క్రమంలో పెరుగుతున్న సిటీకి అనుగుణంగా నగరం నలువైపులా కొత్తగా నివాస ప్రాంతాలను డెవలప్ చేయడం వలన కోర్ సిటీపై ఒత్తిడి తగ్గడంతోపాటు, మరింత వేగంగా అభివృద్ధి వాహకాలుగా పెరుగుతూనే ఉండగా.. సిటీ కూడా ఇంకా విస్తరిస్తోంది. అందుకు తగ్గట్టుగా నగరం చుట్టూ మౌలిక వసతులు కల్పిస్తున్నాయి ప్రభుత్వాలు. హైదరాబాద్‌లో కొన్ని ప్రాంతాలు అనుకున్నదానికంటే ఎక్కువగా అభివృద్ధి చెందగా.. మరికొన్ని ప్రాంతాలు అభివృద్ధికి కాస్త దూరంగా ఉన్నాయి. దీంతో సిటీ నలువైపులా అభివృద్ధి చేసేలా కొంతకాలంగా ప్రణాళికలు జరుగుతున్నాయి.



### మెగా టౌన్‌షిప్...

**భవిష్యత్‌లో హైదరాబాద్‌లో జనాభా పెరిగి తీవ్ర స్థాయిలో ట్రాఫిక్ ఇబ్బందులకు తోడు మౌలిక వసతుల కల్పన అసాధ్యంగా మారే అవకాశముంది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న కొత్త ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ శాటిలైట్ టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేయాలని భావిస్తోంది. దీని ద్వారా నగరంలో జీవనశైలి మెరుగుపడుతుంది. అంతేకాకుండా ఒకేచోట అభివృద్ధంతా కేంద్రీకృతం కాకుండా ప్రాంతాల వారీగా జరుగుతోందనేది ఆలోచన. హైదరాబాద్‌లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించిన కొత్త సర్కార్ వాటికి శాశ్వత పరిష్కారాన్ని చూపించేలా ఈ శాటిలైట్ టౌన్‌షిప్‌లపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలోని ముచ్చెర్ల ప్రాంతం ప్రతిపాదిత ఫార్మాసిటీ భూముల్లో మెగా టౌన్ షిప్ నిర్మించాలనే ప్రతిపాదనలను చేస్తోంది. దీంతో నగరానికి సమీపంలో ఫార్మా కాలుష్యాన్ని దూరం చేసే అవకాశం ఉంటుందని భావించి ఫార్మాసిటీ ప్రాంతంలో మెగా టౌన్‌షిప్స్ నిర్మాణంపై దృష్టిపెట్టాలని సర్కార్ యోచనలో ఉంది.**

### విస్తరించనున్న సిటీ రియాల్టీ

**ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్‌లను నగరానికి నలువైపులా ఏర్పాటు చేయడంతో అందుబాటులోకి వచ్చే మౌలిక వసతులతో రియల్ ఎస్టేట్ రంగంపై సానుకూలంగా ప్రభావం చూపనుంది. భారీ స్థాయిలో నిర్మించే ఆఫీస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టుల వలన సమీప ప్రాంతాలన్నీ డెవలప్‌మెంట్‌కు ఆస్కారం ఉంటుంది. దీంతో అసాధారణమైన ధరల పెరుగుదలకు ఆస్కారం ఉండదు. దీంతోపాటు అందరికీ అందుబాటు ధరల్లో ఉండే ఇండ్ల లభ్యతకు పెరిగేందుకు అవకాశం ఏర్పడుతుంది.**

రియల్ టాక్

### శాటిలైట్ టౌన్ షిప్పలతో మారనున్న తీరు..

**వాక్ టూ వర్క్ కాన్సెప్టులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ విస్తరించిన 158 కి.మీ మేర ఉన్న అవుటర్ రింగు రోడ్డుకు ఇరువైపుల దాదాపు 360 కి.మీల పరిధిలో గ్రోత్ కారిడార్ ను ఆధునిక వసతులతో, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని శాటిలైట్ టౌన్ షిప్పలకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో ఓఆర్ఆర్ వెంబడి 13 ప్రాంతాల్లో ఈ టౌన్ షిప్పలు రానుండగా.. తెల్లాపూర్ పరిసరాల్లో ఒక్క ప్రాజెక్టును ఆవిష్కరించాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో టౌన్ షిప్ నిర్మాణ పనులు మొదలుపెడితే గనుక, హైదరాబాద్ రియల్ రంగానికి మరింత ఊపునిచ్చే అవకాశామే అవుతుంది. దీంతోపాటు ఐటీ కారిడార్ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలల్లో మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చి రియల్ ఇన్వెస్ట్ మెంట్లు పెరిగేందుకు స్కోప్ ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.**



### సిటీకి నాలుగు దిక్కుల ప్రత్యేక టౌన్‌షిప్స్

ఔటర్ రింగ్‌రోడ్, రీజినల్ రింగ్‌రోడ్ మధ్యలో అన్ని సౌకర్యాలతో శాటిలైట్ టౌన్‌షిప్స్ ఏర్పాటు చేయడం ద్వారా హైదరాబాద్‌పై జనాభా ఒత్తిడి తగ్గుతోందని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మేడ్చల్, సంగారెడ్డి, షాద్‌నగర్, ఘట్‌కేసర్ ఇలా సిటీకి నాలుగు దిక్కుల అన్ని వసతులు కల్పించి ప్రత్యేక టౌన్‌షిప్స్ ఏర్పాటు చేస్తే మరింత మంచిదని చెబుతున్నారు. ఉపాధి కోసం ఏటా నగరానికి లక్షలాది మంది వలస వస్తుంటారు. సిటీకి పెరుగుతున్న వలసలను దృష్టిలో పెట్టుకుని నగర శివారు ప్రాంతాల్లోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడం ఆయా ప్రాంతాలకు సమీపంలోనే రెసిడెన్షియల్ ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. దీనికి అనుగుణంగా స్కూల్స్, ఆసుపత్రులు, క్రీడామైదానాలు వంటి సౌకర్యాలను ఏర్పాటై... కోర్ సిటీలో ఉండే జనాలు శివారు ప్రాంతాలకు తరలివెళ్లేందుకు ఆస్కారం ఉంటుంది. ఇలా చేస్తే సిటీపై జనాభా భారం తగ్గడంతోపాటు బెంగళూర్, ఢిల్లీ మాదిరిగా ట్రాఫిక్ కాలుష్యం సమస్యలు తప్పుతాయని నిపుణులు సూచిస్తున్నారు.

### పుణే ఆదర్శం...

శాటిలైట్ టౌన్ షిప్ ప్రాజెక్టులనేవి కొత్తేమి కాదు. రెసిడెన్షియల్ ప్రాంతాలకు సమీపంలోనే ఆఫీస్‌లు అందుబాటులో ఉండే ఆధునాతన శాటిలైట్ టౌన్ షిప్‌లను దేశంలోని పలు మెట్రో నగరాల్లో అందుబాటులోకి వచ్చాయి. అయితే సముద్రతీరంలో ఉండే మహారాష్ట్రలోని పుణే శాటిలైట్ ప్రాజెక్టుల నిర్మాణంలో ముందు వరుసలో ఉన్నాయి. పుణేలోని ఐటీ కారిడార్‌కు సమీపంలో అద్భుతమైన శాటిలైట్ టౌన్ సిప్‌లను అక్కడి ప్రభుత్వం ఎప్పుడో అందుబాటులోకి తీసుకు వచ్చింది. దీంతో ముంబై నగరంపై ఒత్తిడి పెరగకుండా మహారాష్ట్ర వ్యాప్తంగా పట్టణీకరణ ఫలాలను విస్తరించింది.దీంతో దేశంలోని అన్ని మెట్రో నగరాల కంటే శాటిలైట్ నగరాల నిర్మాణంలో పుణే ఆదర్శంగా నిలుస్తోంది. ప్రస్తుతం ఈ ఇదే తరహాలో దేశంలోని పలు రాష్ట్రాలు శాటిలైట్ టౌన్ షిప్‌లను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి శ్రీనగర్, కోల్‌కతా నగరాల్లో ఈ తరహా ప్రాజెక్టులను నిర్మించేందుకు అక్కడి ప్రభుత్వాలు సన్నాహాలు చేస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కూడా స్మార్ట్ సిటీ పేరిట ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్‌లను ప్రోత్సహిస్తూనే ఉంది.

# క్రెడాయ్ ప్రాపర్టీ షోకు రంగం సిద్ధం

## ఈనెల 8,9 &10న హైటెక్స్ వేదికగా నిర్వహణకు ఏర్పాట్లు

## కొనుగోలుదారుల అవసరాలకు అనుగుణంగా రియాల్టీ ప్రదర్శన

**విశాలభారతి, హైదరాబాద్ :**

హైదరాబాద్ నగరంలో సొంతిల్లు కొనుగోలు చేయాలని భావించే వారికి అనువుగా క్రెడాయ్ హైదరాబాద్ సరికొత్త ప్రాజెక్టులతో రియాల్టీ ప్రదర్శనకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 8,9 &10న జరిగే ప్రాపర్టీ షో ద్వారా కొనుగోలుదారులకు కావాల్సిన స్థిరాస్తులను వడ్డించిన విస్తరిలా అందించేలా హైటెక్స్ వేదికగా నిర్వహించనుంది. దేశంలోని అత్యున్నత రియల్ ఎస్టేట్ సంస్థగా క్రెడాయ్ కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) హైదరాబాద్ కొనుగోలుదారుల అభిరుచి, అవసరాలకు అనుగుణంగా 13వ ఎడిషన్ ప్రాపర్టీ షోను ఐటీ కారిడార్ నిర్వహిస్తుండగా... మూడ్రోజుల రియాల్టీ ప్రదర్శనలో నగరంలోని ప్రముఖ బిల్డర్లు, డెవలపర్లు, నిర్మాణ, బ్యాంకింగ్ సంస్థలు ఒకే చోట కొలువుదీరనున్నాయి.

క్రెడాయ్ - హైదరాబాద్ ఆధ్వర్యంలో విశ్వనగరంగా ఎదుగుతున్న మహానగరంలో జరిగే ప్రాపర్టీ షోకు ఎంతో ప్రత్యేక ఉంది. హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ పెట్టుబడులు, కొనుగోళ్లను పెంచడమే లక్ష్యంగా ప్రతి ఏటా క్రెడాయ్ హైదరాబాద్ సారథ్యంలో అట్టహాసంగా నిర్వహిస్తారు. అత్యుత్తమ గృహాలు, భవిష్యత్తుకు భరోసానిచ్చే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను కొనుగోలుదారుల ఎంచుకునేలా ఏర్పాట్లు చేస్తోంది. కొనుగోలుదారుల అవసరాలు, ఎంచుకున్న ప్రదేశం, నచ్చిన బడ్జెట్ ఆధారంగా కలల సౌధాలను దక్కించుకులా ఈ ప్రాపర్టీ షోను నిర్వహిస్తోంది. ఎక్కడికి తిరగాల్సిన అవసరం లేకుండానే ఓపెన్ ప్లాట్ల నుంచి మొదలుకుంటే కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టుల వరకు డెవలపర్‌లు, బిల్డర్‌లను నేరుగా కలుసుకునే వేదికగా క్రెడాయ్ హైదరాబాద్ ఈ ప్రాపర్టీ షోను నిర్వహిస్తోంది. శరవేగంగా నగరం నలువైపులా అభివృద్ధి చెందుతున్నట్లుగా ఏర్పడుతున్న హౌసింగ్ , కమర్షియల్ ప్రాజెక్టులకు ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా అన్ని రకాల ప్రాజెక్టులతో నిర్వహిస్తున్నామని క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

CREDAI HYDERABAD PROPERTY SHOW





రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో నందినగర్ లోని నివాసం లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తనకు రాజ్యసభ సభ్యునిగా తిరిగి అవకాశమిచ్చి ఆదరించినందుకు కేసీఆర్ కు వద్దిరాజు ధన్యవాదాలు తెలిపారు. కుటుంబ సమేతంగా వెళ్లి కృతజ్ఞతలు తెలిపి అధినేత ఆశీస్సులు తీసుకున్నారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్ వారిని ఆశీర్వదించారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ బలం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీరెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నేత లక్ష్మీనారాయణ
- కాంగ్రెస్ గేట్లు తెరిస్తే ఆ పార్టీల్లో ఒక్కరు మిగలరు
- కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి



**విశాల భారతి, పాలకుర్తి:** కార్యకర్తలే కాంగ్రెస్‌పార్టీకి పట్టుకొమ్మలని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలానికి చెందిన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్‌సీనియర్ నేత మచ్చ లక్ష్మీనారాయణ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీరెడ్డి లక్ష్మీనారాయణ, ఆయన అనుచరులకు 'హస్తం' కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ.. కొత్త పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్‌క్యాడర్ అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తామన్నారు. పార్టీలో చేరే వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా యశస్వినీ ఝాన్సీరెడ్డి హామీ ఇచ్చారు. పార్టీలో పని చేసే అగ్ర నాయకుడి నుంచి క్షేత్ర స్థాయి కార్యకర్త వరకు సమాన గౌరవం దక్కే పార్టీ ఒక్క కాంగ్రెస్ లో మాత్రమేనన్నారు.



## పాలకుర్తిలో కాంగ్రెస్‌గేట్లు తెరిస్తే ఆ పార్టీలు ఖాళీ..

పాలకుర్తి నియోజకవర్గంలో మేము గేట్లు తెరిస్తే.. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఖాళీ అవుతాయని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి రాజేందర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసి ఎంతో మంది ఆకర్షితులై పార్టీలో చేరుతామని వస్తున్నారని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. కానీ తామే కొంత సంయమనం పాటిస్తున్నామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ఇక గతమే.. తప్పా.. భవిష్యత్ కాదన్నారు. ఆ పార్టీది ఒడిసిన ముచ్చట అని ఝాన్సీరెడ్డి ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రెంటల గోవర్ధన్, మచ్చ నరేశ్, నీలయ్య, తదితరులు పాల్గొన్నారు

# రెండు రోజుల్లో 50 మందిపై వేటు

- నిన్న 37 మంది నేడు 14 మందిని తొలగింపు
- అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు
- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్



**విశాలభారతి ,స్టేట్ బ్యూరో:** జీహెచ్ఎంసీలో ప్రక్షాళన మొదలైంది. రెండు రోజుల్లో 50 మందికి పైగా అధికారులను బల్దియా నుండి తొలగించారు కమిషనర్ రోనాల్డ్ రాస్. రిటైర్డ్ అయినా విధుల్లో కొనసాగిన 37 మందిని మార్చి 1న టర్మినేట్ చేశారు. అక్రమాలకు పాల్పడిన మరో 14 మందిని ఇవాళ విధుల నుంచి తొలగించారు.ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా జీహెచ్ఎంసీకి నష్టం చేసిన 14 మంది సూపర్ వైజర్లను సస్పెండ్ చేశారు. అంబర్ పేటలో 11 మంది, శేరిలింగంపల్లి నుండి ముగ్గురు సూపర్ వైజర్లపై వేటు వేశారు. వచ్చే రోజుల్లో మరికొందరిపై వేటుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. జీహెచ్ఎంసీలో అనేక ఏళ్ల నుంచి జరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టాలని అధికారులను ఆదేశించారు కమిషనర్ రోనాల్డ్ రాస్. అక్కడి మెడికల్ ఆఫీసర్ జ్యోతి భాయ్ కు మెమో ఇచ్చారు కమిషనర్ రోనాల్డ్ రాస్. రిటైర్మెంట్ అయిన తర్వాత కూడా జీహెచ్ఎంసీ విధుల్లో కొనసాగుతున్న 37 మంది అధికారులను మార్చి 1న విధులను తొలగించారు కమిషనర్ రోనాల్డ్ రాస్. మొత్తం 46 మంది ఉద్యోగులు ఎక్స్ టెన్షన్ పై విధులు నిర్వహిస్తున్నారు.మిగతావారిని వారికి ప్రత్యామ్నాయంగా ఉద్యోగులను నియమించిన తర్వాత వారికి ఉద్వాసన పలుకుతామని రోనాల్డ్ రాస్ చెప్పారు.




# సేవాలాల్ మహరాజ్ సేవలు మరువలేనివి

- నిజాం రాజును గడగడలాడించిన క్రాంతివీరుడు
- గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డి



**పాలకుర్తి, విశాలభారతి:** శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ సేవలు మరువలేనివని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కొనియాడారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఝాన్సీరెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, రామచంద్రు నాయక్, ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. తన ఆధ్యాత్మిక బోధనలతో ప్రజలను చైతన్యపరిచిన గొప్ప వ్యక్తి సంత్ సేవాలాల్ మహరాజ్ అని అన్నారు. నాడు ప్రజలను పీడిస్తున్న నిజాం రాజుకు వ్యతిరేకంగా ఆధ్యాత్మిక ఉద్యమాన్ని నిర్మించిన వీరుడు సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు. గిరిజన ప్రజల అభివృద్ధిలో సంత్ సేవాలాల్ మహరాజ్ పాత్ర చాలా కీలకమని అన్నారు. బంజారా ప్రజలు నమ్మకానికి మారుపేరని, ఇది అనాదిగా వస్తోందని అన్నారు. అనేక అబద్ధపు హామీలిచ్చి గత ప్రభుత్వం గిరిజనులను మోసం చేసిందని అన్నారు. గిరిజన బంధు ఇస్తామని చెప్పి ఒక్కరికి కూడా ఆ పథకాన్ని అమలు చేయలేదని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను విద్య, వైద్య, ఆధ్యాత్మిక, వైజ్ఞానిక రంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తోందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున బంజారా ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



శంకర్ పల్లి మండల్ కొండకల్ గ్రామంలో శనివారం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవంజరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ నీటి పారుదల శాఖమంత్రివర్యులు తన్నీరు. హరీష్ రావు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు.



# భగవంతుని కృప ఒక్కటే ఊరటనిస్తుంది

- అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ
- వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీతారెడ్డి

**శంకర్‌పల్లి, విశాలభారతి:** శంకర్‌పల్లి మండల కొండకల్ గ్రామంలో శనివారం నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో వికారాబాద్ జెడ్పీ చైర్పర్సన్ సునీతామహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీం భరత్ తో కలిసి సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. భక్తులు, ప్రజల సమక్షంలో స్వామి వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న మనిషి జీవితానికి ఆ భగవంతుని కృప ఒక్కటే ఊరటనిస్తుందన్నారు. దేవాలయాల అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దాం, ఆలయాల అభివృద్ధికి అత్యంత అంకిత భావంతో కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. తనపై విశేష ప్రేమాభిమానాలు చూపుతున్న ఆలయ నిర్వాహకులకు, గ్రామ ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, ఎంపీటీసీ బద్దం సురేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జ్యోతి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ పెంటయ్య పాల్గొన్నారు.



# మహాత్మాపూలే దార్శనికత దేశానికి ఆదర్శం

- జాతీయ సదస్సులో వక్తలు
- ముగిసిన జాతీయ సదస్సు

**సికింద్రాబాద్, విశాలభారతి :** ఉస్మానియా యూనివర్సిటీలో గత రెండు రోజులుగా మహాత్మా జ్యోతిబాపూలేపై జరుగుతున్న జాతీయ సదస్సు శనివారం సాయంత్రం ఘనంగా ముగిసింది. ఓయూ లోని జ్యోతిబాపూలే పరిశోధనా కేంద్రం నిర్వహించిన "మహాత్మా జ్యోతిబా పూలే దృక్పథం - సమకాలీన ఆవశ్యకత" జాతీయ సదస్సులో దేశం నలుమూలల నుంచి పాల్గొన్న సుమారు 70 మంది పరిశోధకులు తమ పత్రాలను సమర్పించారని సెంటర్ డైరెక్టర్ డా. చలమల్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ, రాష్ట్ర ఉన్నత విద్యామండలి సహకారంతో ఓయూ జ్యోతిబా పూలే పరిశోధనా కేంద్రం నిర్వహించిన సదస్సు ముగింపు సభకు హాయరైన వక్తలు మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ. లింబాద్రి మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిబాపూలే యొక్క ఆలోచన, తాత్వికత సమకాలీన సమాజానికి మార్గనిర్దేశనం చేస్తాయని పేర్కొన్నారు. పూర్వం సమాజంలో అంటరానితనం, అవిద్య వంటి ఎన్నో అసాంఘిక దురాచారాలను ఎదుర్కొని విద్య కోసం, ప్రత్యేకించి మహిళా విద్య, అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. పూలేని అధ్యయనం చేయకుండా భారతదేశ చరిత్ర అర్థం కాదన్నారు. పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ అందించిన భావజాలం ఈ దేశ గతిని మార్చిందన్నారు. సమాజాన్ని మార్చాలనుకునే ప్రతీవ్యక్తి పూలే, అంబేద్కర్ తాత్వికతను అధ్యయనం చేయాలన్నారు.సదస్సుకు గౌరవ అతిథిగా హాజరయిన ఓఎస్డీ ప్రొ. రెడ్యానాయక్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల వారి కోసం పూలే చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. పూలే చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని ఆయన పేర్కొన్నారు. చాతుర్వర్ణ వ్యవస్థ నుంచి ఆవిర్భవించిన కులవ్యవస్థ భారత దేశంలో అత్యంత ధృడంగా వేళ్లూనుకుని ఉందన్నారు. అయితే కులవ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించివేయడానికి పూలే భావజాలం దారిచూపిస్తుందన్నారు.యూజీసీ డీన్ ప్రొ. మల్లేశం మాట్లాడుతూ. స్వాతంత్ర్యోద్యమానికి ముందు సాంఘిక సంస్కరణోద్యమం ద్వారా సమాజంలోని వివిధ రుగ్మతలను రూపుమాపేందుకు పూలే విశేష కృషి చేశారన్నారు. పూలే సిలబస్ ను ఇంజనీరింగ్ వంటి ఇతర విభాగాల విద్యార్థులకు బోధించాలన్నారు. ఈ కార్యక్రమానికి MJPRC & బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు నాయకత్వం వహించారు. మహాత్మా జ్యోతిబా పూలే లోతైన భావజాలాలను పరిశోధించడం, ఆధునిక సామాజికరాజకీయ దృశ్యాలలో వాటి ప్రతిధ్వనిని అన్వేషించడం లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహించడం జరిగిందని వివరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రీసెర్చ్ అండ్ రిసోర్స్ సెంటర్ (BRARC), ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ.బి. మంగు, MLBCCWS & మైనారిటీల డైరెక్టర్ డాక్టర్ సయ్యదా అజీమ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు ప్రొ. పాట్రిక్, ప్రొ. లావణ్య , ప్రొ. శ్రీ నగేష్, ప్రొ. చంద్రు, ప్రొ. కృష్ణకుమార్, ప్రొ. సాయిలు, ప్రొ. నర్సిములు, డాక్ట సి ఎస్ స్వాతి , డాక్టర్ సృజన, రీసెర్చ్ అసిస్టెంట్స్, ప్రిన్సిపాల్స్, డీన్స్, రీసెర్చ్ స్కాలర్లు, భారతదేశం అంతటా వివిధ రాష్ట్రాల నుండి పేపర్ ప్రజెంటర్లు పాల్గొన్నారు.



# హోటల్ నిర్వాహకులు కిచెన్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రత్యేక అధికారి వెంకయ్య గౌడ్

**శంకర్‌పల్లి, విశాలభారతి:** హోటల్ నిర్వాహకులు తమ కిచెన్ లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శంకర్‌పల్లి మండల ఎంపీడీవో, మోకిల గ్రామ ప్రత్యేక అధికారి వెంకయ్య గౌడ్ అన్నారు. శనివారం మోకిల పరిధి పలు హోటళ్లలో ఎండిఓ తనిఖీలు నిర్వహించారు. తినుబండారాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే హోటళ్లను సీజ్ చేస్తాం అని ఎండిఓ హెచ్చరించారు. మిగిలిపోయిన ఆహార పదార్థాలను ఫ్రిజ్ లలో నిల్వ ఉంచరాదని పేర్కొన్నారు. వర్కర్లు శుభ్రంగా ఉండాలన్నారు. ఫుడ్ సేఫ్టీ రూల్స్ ప్రకారం హోటళ్లను నిర్వహించాలని ఎండిఓ పేర్కొన్నారు.



# కీసర గుట్ట తాత్కాలిక తైబజార్ వేలం పాటలో దక్కించుకున్న రాగుల రమేష్.

**విశాల భారతి,కీసర :** కీసర గుట్టలో ఐదు రోజుల పాటు జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సంధర్భంగా కీసర గుట్ట పై శనివారం కీసర వాణి వద్ద తైబజార్ వేలం పాటను ఎంపిఓ వినూత్న రెడ్డి నిర్వహించారు. తైబజార్ బహిరంగ వేలంలో పాల్గొనే వారు ముందుగా రూ.51,000 నగదును కీసర గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంత మంది జమ చేశారా అని కార్యదర్శి గంగన్ను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఎంపిఓ వినూత్న రెడ్డి మాట్లాడుతూ ఈ వేలంలో నలుగురు పాల్గొన్నారు వీరిలో కీసర గుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యుడు రాగుల రమేష్ చివరికి 323000/ రూపాయలకు తైబజార్ వేలం పాటలో దక్కించుకున్నారు .ఈ నెల 6 వ తేదీ నుంచి 11 వరకు కీసర గుట్టలో ఏర్పాటు చేసే తాత్కాలిక స్టాల్స్ నుంచి దుకాణదారుల నుండి తైబజార్ వసూళ్లు చేసుకోవచ్చు అని అన్నారు. పంచాయితీ కార్యాలయం నుండి షాప్ సైజ్ బట్టి నిర్దేశించిన రుసుము తీసుకోవాలి అని వేలం పాట దక్కించుకున్న వారికి తెలియజేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి గంగన్న తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెంపొందిస్తాం

- కరస్పాండెంట్ చంద్రశేఖర్
- శంకర్ విద్యాలయంలో ఘనంగా స్పెక్ట్రమ్ - 2024
- అబ్బుర పరిచిన సైన్స్ నమూనాలు.



**సికింద్రాబాద్, విశాలభారతి:** విద్యార్థుల్లో బాల్యం నుండే సృజనాత్మక ఆలోచనలు శక్తిని పెంపొందించి ,సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ను వారిని సైన్స్ పట్ల ఆకర్షించేందుకు గత కొన్ని సంవత్సరాలుగా స్పెక్టటమ్ 2024 నిర్వహిస్తున్నట్టు శంకర్ విద్యాలయం హైస్కూల్ కరస్పాండెంట్ గోరకంటి చంద్రశేఖర్ అన్నారు. శనివారం బిజెఆర్ నగర్ లో శంకర్ విద్యాలయం హై స్కూల్ లో వారి ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు తరగతి విద్యా తో పాటుగా ప్రాక్టికల్ విద్యా ముఖ్యం అన్నారు. కార్యక్రమంలో ఎల్ కె జి నుండి 9వ,తరగతి విద్యార్థులు 190 సైన్స్ ప్రాజెక్టుస్, నమూనాలు,చాట్స్ ను ఏర్పాటు చేసి వాటి యొక్క పనితీరు అద్భుతం వివరించారు. వాటర్ సైకిల్ వర్కింగ్ మోడల్, యనిమాల్ శాసంక్షనారి, ట్రాఫిక్ సిగ్నల్ వర్కింగ్ మోడల్, సోలార్ లూనార్ వర్కింగ్ మెడల్, మోడల్ ఆఫ్ ఫారెస్ట్, డి ఎన్ ఎ, బ్లడ్ గ్రూప్స్, టెస్టింగ్ ఎలక్ట్రికల్ కండక్టవిటీ ఆఫ్ లిక్విడ్, లాంటి నమూనలు విశేషం ఆకట్టుకున్నాయి. విజేతలకు తరగతులు వారిగా, ఓవర్ గా, బహుమతులు ఇస్తు,సర్టిఫికెట్స్ అందజేస్తామని చంద్రశేఖర్ చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజనీ, టీచర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు

**బాల్కొండ, విశాల భారతి:**బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండల ప్రజా పరిషత్ భీమ్‌గల్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో సంతోష్ కుమార్ శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ గంగామోహన్, ఏపిఓ నర్సయ్య, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



# పరీక్షా కేంద్ర్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి..

**జిల్లా కలెక్టర్**

**వనపర్తి, విశాల భారతి :**ల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. శనివారం పానగల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.



**పాఠశాలల ఆకస్మిక తనిఖీ:**
పానగల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం జరుగుతుండడంతో కలెక్టర్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. మధ్యాహ్న భోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో ఎం.ఈ.ఓ లక్ష్మణ్ నాయక్, ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మున్సిపాలిటీలో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పర్యటించారు. పట్టణంలోని 12 వార్డులు తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య,మండల అధ్యక్షుడు బొదిరే స్వామి,అనంత రావు,గోపాల్ నాయక్, కొరాడి రాజు,వాక మహేష్, సురేష్,శేఖర్, లింబాద్రి, రంజిత్ పాల్గొన్నారు.



# ధరణి సమస్యల పరిష్కారానికి కృషి

**భీమదేవరపల్లి, విశాల భారతి:**ధరణిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, తొమ్మిది రోజుల్లో ఫిర్యాదులన్ని పరిశీలిస్తామని తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తుల పరిశీలనను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ తొమ్మిది రోజుల్లో దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలని ఆదేశాల మేరకు కార్యక్రమం చేపడుతున్నామన్నారు. భూ సమస్యలు, తప్పు ఒప్పులు, ఇతరాత్ర దరఖాస్తులన్నింటిని పరిశీలించి నివేదించనున్నామని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సురేష్ శెట్కర్ కి ఎంపి టికెట్ ఖరారు

**నారాయణఖేడ్, విశాల భారతి:**జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ శెట్కర్ కి మరొకసారి టిక్కెట్టు ఖరారు అయింది. శనివారం కాంగ్రెస్ ప్రభుత్వం అధిష్టాన వర్గం జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్టు ఖరారు చేశారు. సురేష్ శెట్క ర్ జహీరాబాద్ ఎంపీ టిక్కెట్టు ఖరారు కావడంతో నారాయణఖేడ్ తో పాటు జోగిపేట్, ఎల్లారెడ్డి, కామారెడ్డి, జూకల్, బాన్సువాడ, జహీరాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారు. జహీరాబాద్ ఎంపీ కాంగ్రెస్ గెలవడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.



# నమ్ముకున్న కార్యకర్తలకు సున్నం పెట్టొద్దు...

- 40 ఏళ్ల రాజకీయ జీవితంలో నీ వెంట ఉన్నాం..
- కాంగ్రెస్ గెలుపు కోసం హార్నిశలు శ్రమించాం..

**వనపర్తి, విశాల భారతి:**40 ఏళ్ల రాజకీయ జీవితంలో నీ వెంట ఉండి కీలకంగా పనిచేసిన కార్యకర్తలను విస్మరించడం సరికాదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అంతకుముందు మాజీ మంత్రి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా ప్రకటించిన సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపునుంచి శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి




నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి క్యాబినెట్ పదవి ఇచ్చిన తర్వాత వనపర్తి నియోజకవర్గంలో చిన్నారెడ్డి గ ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచిన మేఘారెడ్డిని , పార్టీ కార్యకర్తలను మర్చిపోతున్నారని వారు వాపోయారు. రాజకీయ కక్ష పూరిత ముందుకు పోతున్నాడని ఇది సరైన పద్ధతి కాదని వారన్నారు. ప్రభుత్వం లేనప్పుడు ఎండనక వాననక ఒకరికి ఒకరు తోడై కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలాను సీనియర్ నాయకులను,అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కష్టపడ్డామని కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నోళ్లు చాలామంది ఉన్నామన్నారు. అనంతరం మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందా లేదని కార్యకర్తలు ఒక ఆలోచనలో ఉన్నారని ఏఐసీసీ కార్యదర్శి,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి దీనికి సమాధానం చెప్పాలని కోరారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం వారి సమస్యల కోసం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు బాపన్ పల్లి వెంకటేష్, బ్రహ్మాచారి, సత్యం, జయసుధ, మధు గౌడ్, సుమిత్ర, యాదగిరి విభూతి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి టికెట్ కోసం ముందు వరుసలో ఏమాజీ

**మంచిర్యాల, విశాల భారతి:**ఢిల్లీలో నెలరోజుల ముందు నుండే మకాం వేసి, టికెట్ కోసం ఏమాజీ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. తమకు 100% బిజెపి నాయకులు మద్దతు తెలుపుతారని ఏమాజీ కొండంత ఆశతో ఢిల్లీలో ఉన్నారు. అన్ని పార్టీల్లోనూ ఎన్నికల హడావిడి మొదలైంది. ఎంపి టికెట్ కోసం అన్ని పార్టీల కార్యాలయాలు ఆశావహులతో కిక్కిరిసి పోతున్నాయి. ముఖ్యంగా కేంద్రములో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ టికెట్ల కోసం గిరాకీ ఎక్కువగా ఉంది. నిన్నటి వరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేయడానికి అభ్యర్థులు దొరకని పరిస్థితి ఏర్పడడం గమనార్హం. పార్లమెంట్ అభ్యర్థిగా తన కుమారుడు వంశీ కృష్ణను తన వారసుడిగా గెలిపించి సత్తా చాటాలని వివేక్ వెంకటస్వామి చూస్తుండగా, అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు బిజెపిలో ఉండి చివరి నిమిషంలో బిజెపిని వదిలి కాంగ్రెస్ లో చేరి పార్టీ దెబ్బ తినడానికి కారకుడైన వివేక్ వెంకట స్వామినీ రాజకీయంగా దెబ్బ తీయాలని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా వ్యూహం పన్నుతున్నారు.



**రేసు గుర్రం కొయ్యల?**
వివేక్ వెంకట స్వామి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కొని, ఓడించగల సత్తా కేవలం కొయ్యల ఏమాజికి మాత్రమే ఉందని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయ పడ్తున్నారు. వివేక్ బిజెపికి ద్రోహం చేసినప్పుడు ఆయనకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. వివేక్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. పార్టీకి ద్రోహం చేసిన తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ ను ఓడించే సత్తా కేవలం ఏమాజికి మాత్రమే ఉందని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**మంచిర్యాల, విశాల భారతి:**బెల్లంపల్లి పట్టణంలోని కాల్టెక్స్ ఏరియా లైవ్ బ్రిడ్జి కింద నూతన డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ వార్డ్ కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. కాల్ టెక్స్ ప్రజలు బజారుకు వెళ్లడానికి రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. బెల్లంపల్లి ప్రజలకు అన్ని విధాలు సహాయ సహకారాలు అందిస్తూ బెల్లంపల్లి డెవలప్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటానని బెల్లంపల్లి ప్రజలకు రుణపడి ఉన్నానని ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నెరవేరుస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**మంచిర్యాల, విశాల భారతి:**విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జే. ముఖేష్ అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయగా.. శనివారం భీమిని మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా మాట్లాడారు. విద్యార్థులు ఏదైనా సమస్య వచ్చినప్పుడు భయపడకుండా స్పందించి ప్రశ్నించడం నేర్చుకోవాలన్నారు. సమస్య ఎదురైనప్పుడు 100 డయల్ చేయాలన్నారు. చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అలా చదవడం వల్ల విద్యార్థి అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అజయ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిప్ప మనోహర్, సీనియర్ న్యాయవాదులు గోపి కిషన్ సింగ్ ఠాకూర్, దుద్దిల్ల అశోక్, తాసిల్దార్ బికర్ణ దాస్, ఎస్సై ప్రశాంత్, ఇన్చార్జ్ హెచ్ఎం సువర్ణ, న్యాయవాదులు శివ బాలకృష్ణ, రవికుమార్, సంగీత, శ్రీనివాస్, అనిల్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్ నిక్షిప్తమైన అంశంపై అవగాహన...

**వనపర్తి, విశాల భారతి :**జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ డాటా ఆపరేటర్లకు ఆధార్ అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఒక్కరోజు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. వివిధ మండలాలలోని ఎంఐఎస్, డాటా ఎంట్రీ ఆపరేటర్లు సమగ్ర శిక్షణ, వారి బాధ్యతలను నిర్వర్తించడంలో కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. వివిధ కార్యక్రమాలు విజయవంతం చేయడానికి, సరైన సమయంలో రిపోర్ట్ ఇవ్వడం వంటివి అందజేయడంలో మండల ప్లానింగ్ టీం యొక్క కృషినీ కొనియాడారు. జిల్లాలో ఆధార్ లేని విద్యార్థులను గుర్తించి వారి ఆధార్ కార్డులను నమోదు, ఈ ఆధార్ నమోదు ప్రక్రియ నిరంతరం కొనసాగించాలన్నారు. ఇట్టి కార్యక్రమానికి స్టేట్ టెక్నికల్ పర్సన్ నరేందర్, ఆధార్ కిట్టు ఇన్సులేషన్, ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీ శేఖర్,ఎంఈఓ శ్రీ శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఏ ఎస్ సి తిరుపతి రెడ్డి,సీఎంఓ యుగంధర్,ఏపీఓ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి..

**మండ్ల దేవన్న నాయుడు**

**వనపర్తి విశాల భారతి :**ఐదేళ్ల చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కాంగ్రెస్ నాయకులు మలిదశ ఉద్యమకారుడు, మండ్ల దేవన్న నాయుడు ప్రకటనలో కోరారు. జాతీయ పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం 7 గంటల నుంచే పోలియో చుక్కల ఏర్పాట్లుకు వైద్య ఆరోగ్యశాఖ అన్ని ఏర్పాటు చేసిందన్నారు. స్కూళ్లు, కాలేజీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, మందు బూత్‌లలో అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఐదేళ్లలోపు చిన్నారులను, బస్టాండ్, రైల్వే స్టేషన్లు, అంగవాడీ కేంద్రాల్లో చుక్కల మందు వేయనున్నట్లు తెలిపారు. మిగిలిన చిన్నారులకు 4,5 తేదీల్లో ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని పాల్గొన్నారు.





# కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

**వనపర్తి, విశాల భారతి :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయి. శనివారం సెకండ్ ఇయర్ విద్యార్థులు రెండో పరీక్ష రాశారు. జిల్లా వ్యాప్తంగా జనరల్, ఒకేషనల్ విద్యార్థులు 5957 మందికి గాను 5,800 మంది హాజరయ్యారు. జనరల్ 130 మంది, ఒకేషనల్ 27 మంది విద్యార్థులు మొత్తం 157 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇంచార్జ్ డిఐఈఓ మద్దిలేటి తెలిపారు.



# మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలి

**బాల్కొండ, విశాల భారతి:** హరితహారం మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ అన్నారు.శనివారం ఆయన మండలంలోని జాగిర్యాల్, సుదర్శన్ నగర్ తండా,సంతోష్ నగర్ తండా గ్రామాలను సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామాలలో ఏర్పాటు చేసిన ఉపాధి హామీ నర్సరీలను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ్యం నీటి సమస్యల గురించి పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎండల తీవ్రత పెరుగుతున్నందున గ్రామాలలో నీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గంగమోహన్, ఏపీఓ నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.




# అంగన్వాడీ ఉద్యోగులకు అవగాహన సదస్సు

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండల పరిషత్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం నుండి భేటీ బచావో భేటీ పడవో నినాదంతో అంగన్వాడీ ఉద్యోగులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీడీపీఓ జ్ఞానేశ్వరి,ఎమ్మార్వో శ్రీలత,సీఐ శ్రీనివాస్, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంఈఓ స్వామి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ వివక్షత,ఆడపిల్లల సంరక్షణతో పాటు చట్టాలు,అనిమియా గురించి చైల్డ్ మ్యారేజస్,స్కూల్ డ్రాపౌట్స్, పిసిపిఎన్డిటి యాక్ట్,హెల్ప్ లైన్ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు,మెడికల్ ఆఫీసర్ అజయ్ పవర్,ఐసిడిఎస్ సూపర్వైజర్లు,పోషణ అభియాన్ డిస్టిక్ కోఆర్డినేటర్,మహిళా సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ కవిత, ఎస్ఎఫ్ఎల్ పుష్ప,తదితరులు పాల్గొన్నారు.



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

భీమదేవరపల్లి, విశాల భారతి:డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ చేయడంతో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల యువజన నాయకులు అంబేద్కర్ చౌరస్తా లో శనివారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగ కల్పనలో భాగంగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ చేయడం హర్షనీయమని అన్నారు. తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగాలు నియామకాల వల్ల నిరుద్యోగ తెలంగాణగా మారుతుందని వారు వ్యక్తం చేశారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కుల అనిల్, పోగుల శ్రీకాంత్, గుడికందుల రాజు ,నరేందర్, రాజేందర్ ,వంశీకృష్ణ, మహేష్ ,ప్రశాంత్ ,దిలీపు, ప్రవీణ్, రజనీకాంత్, మహేందర్,రమేష్, రఘు, తదితరులు పాల్గొన్నారు.




# సమాజంలో మహిళల పాత్ర బాధ్యతయుతమైనది..

**వనపర్తి, విశాల భారతి :**సమాజంలో మహిళల పాత్ర చాలా బాధ్యతమైనదని జిల్లా ప్రిన్సిపల్ జడ్జ్ సునీత అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఇట్టి సమావేశానికి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ ,సఖి సెంటర్ , జిల్లా న్యాయ విభాగం, వైద్య ఆరోగ్య ప్రిన్సిపల్పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలని, పట్టుదల స్వయంకృషితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ జడ్జిలు రజిని, శ్రీ లత, జానకి ,జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీబాయి, డిసిపిఓ రాంబాబు, గైనకాలజిస్ట్ డాక్టర్ కిరణ్ మై, ఇండియన్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, విద్యార్థులు, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ ఆర్డీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




# సామాజిక సేవలో వాసవి క్లబ్ లకు తిరుగులేదు

**క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్**



**కల్వకుర్తి, విశాల భారతి:**ప్రపంచవ్యాప్తంగా సామాజిక సేవలలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కు తిరుగులేదని, క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక సేవలకు రాష్ట్రపతి గుర్తింపు కూడా పొందడం గొప్ప విషయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ అన్నారు. శనివారం ఆయన కల్వకుర్తి క్లబ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ లో నిర్మించిన సరస్వతి మాత ఆలయాన్ని దర్శించి పూజలు చేశారు. అనంతరం వాసవి క్లబ్ భవనంలో కల్వకుర్తి వాసవి క్లబ్ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి అన్నారు. అనంతరం 20 మంది పేదలకు బియ్యం చీరలను పంపిణీ చేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. తదుపరి క్లబ్ గవర్నర్ జగదీష్ వాసవి వనిత క్లబ్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా చిదిరె శ్రీనివాసులు శ్రీలక్ష్మి, కార్యదర్శులుగా కల్వ లక్ష్మి ఆంజనేయులు, కోశాధికారిగా దుగ్గి ధనలక్ష్మి అశోక్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలోవాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కల్వ హరి కృష్ణ, కలిమిచర్ల రమేష్, జూలూరి సత్యం, చిగుళ్లపల్లి శ్రీధర్, నీల లింగం, కొండూరు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజాన్ని నెలకొల్పాలి...

**జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి**

**వనపర్తి, విశాల భారతి :**తల్లిదండ్రులు అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని జిల్లా అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసలు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు,నర్సింగ్ కళాశాల విద్యార్థులతో పోలియో చుక్కలా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీని డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాసలు జెండా ఊపిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో రహిత సమాజాన్ని కొనసాగించేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలను వేయించాలని విజ్ఞప్తి చేసారు. జిల్లా వ్యాప్తంగా 54,456 మంది పిల్లలను గుర్తించామని, వీరందరికీ 339 కేంద్రాలలో , 1356 నుండి వైద్య ఆరోగ్య సిబ్బంది తో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 122 హై రిస్క్ ప్రాంతాలలోని పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పరిమళ, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మధు,బాలస్వామి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్ జీ, సూపర్వైజర్లు హెల్త్ అసిస్టెంట్లు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# 'అవిశ్వాసం లేదు... అభివృద్ధికే ప్రాధాన్యం'



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**తుర్కయంజాల్ మున్సిపాలిటీలో గత నెలరోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. పురపాలిక వైస్ చైర్ పర్సన్‌పై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోనుంది. అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో ఈనెల 5న జరగనున్న ప్రత్యేక సమావేశానికి కాంగ్రెస్ కౌన్సిలర్లందరూ గైర్హాజరు కానున్నట్లు చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి శనివారం ప్రకటించారు. తొర్రూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లతో కలిసి చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి మాట్లాడారు. మంగళవారం జరిగే సమావేశానికి తమ కౌన్సిలర్లు ఎవరూ హాజరు కాబోరని ప్రకటించారు. అభివృద్ధికే తాము ప్రాధాన్యమిస్తున్నామని, తామంతా అన్నదమ్ముళ్లలా కలిసిమెలిసి ముందుకుసాగుతామని ప్రకటించారు. తామంతా సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, స్థానిక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో తుర్కయంజాల్ మున్సిపాలిటీకి అధిక నిధులు వచ్చేలా కృషి చేస్తామమన్నారు. కాంగ్రెస్ పార్టీలో మనస్పర్థలు లేవని, అందరం కలిసిమెలిసి కుటుంబసభ్యుల వలే ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి అండదండలతో ప్రత్యేక నిధులు తీసుకొచ్చి మున్సిపాలిటీని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, టి.పీపీసీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్, పీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిలర్లు కంబాలపల్లి ధన్‌రాజ్, బండారి బాలరాజు, నారని కవితాశేఖర్‌గౌడ్, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, మేతరి దర్శన్, గుండా ధన్‌రాజ్, బొక్క వంశీధర్‌రెడ్డి, మహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ నాయకులు....



**బాల్కొండ, విశాల భారతి:** బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి పలువురు నాయకులు బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో చేరారు. మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన తక్కురి కిషన్, భీమ్‌గల్ మండలం జాగిర్యాల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీ పర్స రత్నయ్య,గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు మాదిగి భోజన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదంతో ప్రజా పాలన జరుగుతుందని సంక్షేమంలో రాష్ట్రం దూసుకుపోతుందని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వంలో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు,భీమ్‌గల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొదిరె స్వామి,కుంట రమేష్, అశోక్,గోపి తదితర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# గీతం స్కాలర్ అన్నా తనూజకు పీహెచ్ డీ



**పటాన్ చెరు,విశాలభారతి:**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని బి.అన్నా తనూజ సఫాలాను డాక్టరేట్ వరించింది. 'బయోనూ క్రోమోలిక్యూల్స్లో బెంజిమిడాజోల్ కంజెనర్ల సరస్పర చర్యపై సమగ్ర బయోఫిజికల్, సిద్ధాంతక అధ్యయనం' చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు. మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బిజయ్ కేతన్ సాహు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అధ్యయనం, ప్రయోగాత్మక పద్ధతులను ఉపయోగిస్తూ, పరస్పర చర్యల థర్మోడైనమిక్స్, జీవ పరమాణు నిర్మాణంపై ఉత్పన్నాల ప్రభావాన్ని విశ్లేషించింది. సమగ్ర పరిశోధన పని పరమాణు పరస్పర చర్యలపై మన అవగాహనను పెంపొందించడమే గాక, హేతుబద్ధమైన ఔషధ రూపకల్పన, ఔషధ సరఫరా వ్యవస్థల అభివృద్ధికి లోతైన అవగాహనను కల్పించిందన్నారు. అన్నా తనూజ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్డ్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# డీఎస్సీ నోటిఫికేషన్ పట్ల యూత్ కాంగ్రెస్ హర్షం

**సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**

**పటాన్ చెరు,విశాలభారతి:**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల యూత్ కాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది. సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం డివిజన్ లోని వినాయక్ నగర్ కాలనీలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి పిలుపు మేరకు యూత్ కాంగ్రెస్ పటాన్ చెరు నియోజకవర్గ అధ్యక్షుడు నరేష్ యాదవ్ అధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సెక్రెటరీ పటాన్ చేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం యువతను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. ఎన్నికలలో పొందుపర్చిన ఆరు హామీలలో నాలుగు నెరవేర్చడం సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో ఉద్యోగాల నోటిఫికేషన్లు ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు, ఇది నిరుద్యోగులకు సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే నోరు అందుపులో పెట్టుకోవాలి

**కాంగ్రెస్ నాయకులు వేముల గోపీనాథ్**



**శాలిగౌరారం, విశాలభారతి**: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలని, నోరు అందుపులో పెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల గోపీనాథ్ ఖండించారు ఈ సందర్భంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కు నియోజకవర్గ ప్రజలు నాడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పినప్పటికీ స్థాయిని మరిచి ఇష్టానుసారంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడడం ప్రజలు గమనిస్తున్నారని గాదరి కిషోర్ కుమార్ కు తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు మరోసారి రానున్న పార్లమెంటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెపుతారని స్థాయిని మరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పదేపదే అనుచిత వ్యాఖ్యలు చేస్తే కేసీఆర్ దగ్గర మెప్పు పొందచ్చనే భావనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఇష్టానుసారంగా మాట్లాడుతుండడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మేడిగడ్డను సందర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎందుకు తీసుకుపోవడం లేదో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సమాధానం చెప్పాలన్నారు.



# నిర్విరామంగా అభివృద్ధి పనులు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:**శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు డివిజన్ పరిధిలో ప్రణాళికా బద్దంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలో ఒక కోటి 63 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్లు, వరద నీటి పైపులైను నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలికవస్తుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆఫ్జల్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా ప్రయాణిస్తే కఠిన చర్యలు

**ఎస్సై లక్ష్మీనర్సయ్య**

**పాలకీడు, విశాలభారతి:** పరిమితికి మించి కూలీలను ఆటోలలో ఎక్కిస్తే డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని పాలకవీడు ఎస్సై లక్ష్మీనర్సయ్య తెలిపారు. శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రమాదకరంగా ప్రయాణించే ఆటో కూలీలను ఆపి ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు,కూలీలకు అవగాహన కల్పించారు.ప్రయాణికులు వివిధ పనుల నిమిత్తం ప్రయాణించేటప్పుడు ప్రమాదకర రీతిలో ఆటోలలో, ట్రాక్టర్ లలో కానీ పరిమితికి మించి ప్రయాణించి ప్రమాదాల బారిన పడొద్దని హెచ్చరించారు. అట్టి వాహనాలపై కేసులు నమోదు చేస్తామన్నారు.




# మహిళల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం

- **సీపీ తరుణ్ జోషి**
- **శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నాం**
- **బీబీనగర్ పిఎస్ ని సందర్శించిన రాచకొండ సిపి**

**భువనగిరి, విశాలభారతి:** శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నామని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ అన్నారు. శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పోలీసు స్టేషన్ ని యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర తో కలిసి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాచకొండ కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో పోలీసు స్టేషన్లలో సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలలు పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉండాలని, ప్రజలతో మమేకమై పని చేయాలని, బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని సూచించారు. మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పిల్లల చేతిలో హింసను, నిరాదరణ ఎదుర్కొంటూ పోలీస్ స్టేషన్ కు స్వయంగా రాలేని బాధితులు రాచకొండ వాట్సాప్ కంట్రోల్ రూమ్ 8712662111 నంబర్ కి గానీ, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఏసిపి రవి కిరణ్, సిఐ ప్రభాకర్ రెడ్డి, ఎస్సై రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకి చీరల పంపిణీ



**చిట్యాల, విశాలభారతి:** భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ డా. బూర నర్సయ్య గౌడ్ జన్మదినం సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రంలో నకిరేకల్ నియోజకవర్గ బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం గణనీయమైన అభివృద్ధి సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చికిలం మెట్ల అశోక్, కన్నెబోయిన మహాలింగం, మాస శ్రీనివాస్, జయరపు రామకృష్ణ, గంజి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




# పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

**ఎస్ఎఫ్ఐ ధర్నా**

**కురవి, విశాలభారతి:** ఆశ్రమ పాఠశాల నూతన భవనం నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా కూడా కనీస మౌళిక సదుపాయాలు కల్పించడంలో విఫలం అయింది అని, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గంధసిరి జ్యోతిబసు అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల భవనం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. భవనం నిర్మించి సంవత్సరాలు గడుస్తున్న అది నిరుపయోగంగా ఉంది అన్నారు. ప్రస్తుతం ఉన్న భవనం శిథిలావస్థలో ఉంది అన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనంలో ఉండడం వలన విద్యార్థుల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్, గణేష్, మహేష్, ప్రణయ్ ,విక్రమ్ శరత్, వినయ్, రవి పాల్గొన్నారు.

# జర్నలిజానికే వన్నె తెచ్చిన డాక్టర్ బంటు కృష్ణ

- **జర్నలిజంలో బంగారు పతకాన్ని సాధించడం అభినందనీయం**
- **టీయు డబ్ల్యూ జె ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



**సూర్యాపేట, విశాలభారతి**: టీయూడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత డాక్టర్ బంటు కృష్ణ ఇటీవల పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజంలో పిహెచ్ డి పూర్తైన సందర్భంగా గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ చేతుల మీదుగా బంగారు పథకాన్ని అందుకోవడం అభినందనీయమని టి యు డబ్ల్యూ జె ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో టి యు డబ్ల్యూ జె ఐజేయు, సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ కృష్ణకు పూలే బొకేలు అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని పట్టు వదలని విక్రమార్కుడిలా, సీనియర్ జర్నలిస్టు గా మూడు దశాబ్దాలుగా పైగా జర్నలిజం రంగం లో రాణిస్తూ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పూర్తి చేయడం ఎంతో గర్వకారణమని తెలిపారు. జర్నలిజాన్నే ఒక వృత్తిగా భావిస్తూ, అనేక జాతీయ, అంతర్జాతీయ కథనాలు రాస్తూ సమాజాన్ని జాగృతం చేయడం లో ఎంతో శ్లాఘనీయమని చెప్పారు. ఇటీవల జర్నలిస్టుల సమస్యల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్ట్ ల సమస్యల పై ప్రస్తావిస్తూ జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాల సమస్య కూడా పరిష్కారం అవుతుందని పేర్కొన్న సంగతి గుర్తు చేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యు ఐజెయు నాయకులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టు మిక్కిలినేని శ్రీనివాసరావు, ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్ డాక్టర్ బంటు కృష్ణను సన్మానించారు.



# గృహ జ్యోతి బిల్లు జీరో రావడం పట్ల హర్షం

తుంగతుర్తి, విశాలాభారతి: గానుగుబండ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా శనివారం గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంట్ బిల్లు "జీరో" రావడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోర జలందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన గృహజ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తుండడం ఎంతో సంతోషంగా ఉందని ఈ మేరకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల లింగ యాదవ్, బొల్లోజు జానకమ్మ,లైన్మెన్ సోమన్న, కట్ల వెంకన్న, ఎనగందుల మధుసూదన్, అక్కనపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

- **పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
- **డాక్టర్ లక్ష్మీ ప్రసన్న**

**కోదాడ, విశాలభారతి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరం పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చ్ 3,4,5 తేదీలలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మార్చి 3న తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని, అన్ని గ్రామాలలో పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల వయసు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి చిన్నారుల తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని గ్రామాలలో ఉన్న అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ ఇట్టి కార్యక్రమాలను నిర్వహించాలని ఆరోగ్య కార్యకర్తలను కోరారు. జలుబు, దగ్గు, అతిసారం, నీళ్ల విరోచనాలు, నీరసం లాంటివి ఉన్నా సరే పోలియో చుక్కలు వేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళావతి, విజయ్ కుమార్, మహేష్, కృష్ణమూర్తి, శైలజ, శ్రీదేవి, విజయ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# స్కాలర్స్ స్కూల్ లో ఘనంగా సైన్స్ కార్నివల్

**సూర్యాపేట, విశాలభారతి:** శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులలో పెంపొందించడానికి జిల్లా కేంద్రం లోని ఎస్ఎల్ ఎస్ స్కాలర్స్ స్కూల్ హనుమాన్ నగర్ నందు శనివారం సైన్స్ కార్నివల్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి పాల్గొని శాస్త్రీయ వైఖరులను అలవరచడానికి ఇటువంటి సైన్స్ కార్నివల్ ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థుల ప్రాజెక్ట్స్ సైన్స్ సత్యాలను వివరిస్తున్నాయని, శాస్త్రీయ సిద్ధాంతాలను వివరిస్తున్నాయని, విద్యార్థులు ఎప్పుడు ప్రశ్నించాలని ప్రశ్నించడం ద్వారా విజ్ఞానం దిగుణీకృతం అవుతుందని అన్నారు. మూఢనమ్మకాలను నిర్మూలించడం కొరకు ఇచ్చిన ప్రదర్శన ప్రజలను ఎంతో ఆలోచింప చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సాధన్ కుమార్, సామాజిక కార్యకర్త లింగయ్య యాదవ్, పాఠశాల ప్రిన్సిపల్ చికూరి సాయికృష్ణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.



# తాసిల్దార్ కార్యాలయం తనిఖీ

**జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు**

**సూర్యాపేట, విశాలభారతి:** పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు వాటి వివరాలను తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డిని అడుగగా మొత్తం 322 పెండింగ్ ఫైల్స్ ఉన్నవని తాసిల్దార్ కలెక్టర్ కి తెలిపారు. ధరణి దరఖాస్తులన్నీ మార్చి 6 వ తారీకు కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరిష్కరించబడిన ధరణి దరఖాస్తులు వివరాలు అట్టి రైతుకు మెసేజ్ వెళుతుందని కలెక్టర్ తెలిపారు. క్షేత్ర పరిశీలనలో తాసిల్దారులు , అధికారులు అడిగిన ధ్రువపత్రాలను రైతులు చూపించాలని ప్రజలు అధికారులు పూర్తిగా సహకరించాలని కలెక్టర్ కోరారు.

# పెండింగ్ రుణాలు విడుదల చేయాలి

- **కెవిపిఎస్ పట్టణ నాయకులు గంగుల వెంకటేష్**



**మరిపెడ, విశాలభారతి:** పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పోరేషన్ రుణాలను కొత్త ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) పట్టణ నాయకులు గంగుల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వెంకటేష్ విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ 2018 19 2020 21 లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు వెంటనే విడుదల చేయాలన్నారు. గత మూడు సంవత్సరాల నుండి రుణం మంజూరి అయినప్పటికీ సబ్సిడీ నిధులు విడుదల చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పేరుతో కాలం గడిపిందని, ఓట్లు వేస్తేనే దళిత బంధిస్తామని , దళితులను మోసగించాలని చూసిన ప్రభుత్వానికి దళితులు తగిన గుణపాఠం చెప్పారని వెంకటేష్ అన్నారు.లబ్ధిదారులు నిరుద్యోగులు రుణాలు రాక కూలి పనులు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు రుణాలు అందితే కొంత మెరుగైన జీవితం గడుస్తుందని,గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఈ కొత్త ప్రభుత్వంలోనైన నిధులు సకాలంలోవిడుదల చేసి లబ్ధిదారులను ఆదుకోవలన్నారు.




# స్ఫూర్తి ప్రదా స్వర్గీయ దూదిళ్ళ శ్రీపాద రావు

- **శాసనసభకు వన్నె తెచ్చిన నాయకుడు**
- **సర్పంచ్ నుండి స్పీకర్ గా ఎదిగిన మహానేత**
- **జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్**

**సూర్యాపేట, విశాలభారతి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దూదిళ్ళ శ్రీపాదరావు. జయంతి వేడుకలను శనివారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన వేడుకులలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్.పి. రాజేష్ మీనా తో జిల్లా కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించిన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీపాద రావు న్యాయువాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారాని, తన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్ గా రెండు సార్లు ఎన్నికై తదుపరి మహాదేవాపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికైనారని అన్నారు. 1984 ఎన్నికలలో మొదటి సారి మంథని నుండి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రావు ప్రజల మన్ననులు ఎన్నో పొందారని అన్నారు. శాసన సభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవిని అధిష్టించి ఆ పదవికి ఎంతో వన్నె తెచ్చారాన్ని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడినారు. ఒక ప్రక్క స్పీకర్ గా విధులు నిర్వహిస్తూ తన మంథని నియోజకవర్గ అభివృద్ధిని అన్ని రంగాలలో ముందు ఉంచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ వి వి అప్పారావు, డి ఆర్ డి వో పీడీ మధుసూదన్ రాజు, టిఎన్ జీవో జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పోలియో చుక్కలు వేయించాలి

**శాలిగౌరారం, విశాలభారతి:** పుట్టిన పిల్లల నుంచి 5 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలందరికి ఆదివారం రోజు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని శాలిగౌరారం లోని జడ్పి పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.తల్లీ దండ్రులు పిల్లలను కేంద్రాల వద్దకు తీసుకవచ్చి తప్పని సరిగా చుక్కలు వేయించాలని వైద్య సిబ్బంది కోరారు. ఈ ర్యాలీ లో మండల వైద్యాధికారి శిల్ప, సిహెచ్ఓ వెంకటేశం, పి హెచ్ ఎన్ రాములమ్మ, సూపర్ వైజర్ మరియా, హెల్త్ అసిస్టెంట్ మోలుగురి భాస్కర్, భాగ్యమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.




# చెరువులు, కుంటలను నింపాలి

**నూతనకల్, విశాలభారతి:** జిల్లాలో పెద్ద ఎత్తున యాసంగి వరి పంటను రైతులు సేద్యం చేశారని భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోరు బావులలో నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి చెరువు,కుంటలు నింపాలని, చివరి ఆయకట్టు వరకు నీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఐ (ఎం_ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక నూతనకల్ మండల కేంద్రంలో గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రం లో పార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాల అడుగంటి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వరి పంటను అధికంగా సేద్యం చేశారు. దీనికి సరిపడా సాగునీరు లేక నానా అవస్థలు పడుతున్నారని, అప్పులు చేసి పంటలు వేస్తే ఎండిపోయే స్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో తాగునీరు ఎద్దటి కూడా పెరుగుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు లక్ష్యాలను చేరుకోవాలి

**సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్**

**సూర్యాపేట, విశాలభారతి:** విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలని , లక్ష్యం కోసం కృషి చేయాలని సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్ అన్నారు. శనివారం ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట రూరల్ పీఎస్ పరిదిలోని ఇమాంపేట గురుకుల పాఠశాలలో జిల్లా షీ టీమ్స్ పోలీసు, కళాభృందం అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్ ఐ మాట్లాడారు.మహిళల, విద్యార్థులు రక్షణ చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. సూర్యాపేట షీ టీం ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ అధ్వర్యంలో మహిళ రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని, విద్యార్థులు సమస్యలు ఉంటే ఉపాధ్యాయుల దృష్టికి, అధికారుల దృష్టి తేవాలని, మానసిక ధైర్యం కలిగి ఉండాలని, అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు. తల్లిదండ్రుల కోరికలను, కళలను నెరవేర్చాల్సి బాధ్యత మనపై ఉన్నదని గుర్తు చేశారు. కార్యక్రమం నందు సూర్యాపేట షీ టీం ఎస్సై ప్రవీణ్ కుమార్, సూర్యాపేట రూరల్ ఎస్సై బాలునాయక్ , హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి, షీటీం మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, ఇంచార్జి ప్రిన్సిపల్ శ్రీలత, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలి

**డి రవి, పుల్లూరి సింహాద్రి**



**మునగాల, విశాల భారతి:** మోతే మండల పరిధిలోని బురకచర్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గాయపడిన కూలీల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం మునగాల మండలానికి చెందిన కూలీలు బతుకుతెరువు కోసం మిరపకాయ కూలీలకు వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. కొంతమంది కూలీలు గాయాల పాలయ్యారు. మృతి చెందిన కుటుంబాలకు 20 లక్షలు ఎక్స్గ్రేషియ చెల్లించాలని, గాయాల పాలైన వారికి మెరుగైన వైద్యం అందించి పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రమాద సూచికలు ఏర్పాటుచేసి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పరిమితికి మించి కూలీలను ఎక్కించకుండా అతివేగం పట్ల ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించాలని పోలీసు వారిని కోరారు.

# సింగిల్ విండో చైర్మన్ కు సన్మానం

**చౌటుప్పల్ విశాలభారతి:** సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికైన చెన్నగోని అంజయ్య గౌడ్ గారిని యువజన కాంగ్రెస్ నాయకులు దీప శ్యాంసుందర్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తదనంతరం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
9
ఆదివారం,
03.03.2024
హైదరాబాద్



# కేసిఆర్ కు పట్టిన గతే పడుతుంది

**తొర్రూరు, విశాలభారతి:** కేంద్రంలో మరోసారి మోడీ సర్కార్ నినాదం తో బీజేపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్ర నిన్నటి రోజు రాత్రి తొర్రూరు పట్టణానికి చేరుకుంది.ఈసంద్భంగా తొర్రూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక శక్తిస్థల్ (వేణు గోపాల స్వామి మైదానం)లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బహిరంగసభలో మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ మూడో సారి అఖండ విజయం సాధించడం ఖాయమని, ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ గారు ప్రదాని కావాలని దేశమంతా కోరుకుంటున్నారు అని తెలిపారు. మోసపూరిత వాగ్దానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని,హామీల అమలు చేయకపోతే కేసిఆర్ కు ఏ గతి పట్టిందో అదే దుర్గతి రేవంత్ రెడ్డి కి పడుతుంది అన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. ప్రకాశ్ రెడ్డి, మానుకోట, జనగామ జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్ రావు, ఆరుట్ల ధశమంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాం చందర్ రావు, కేవీఎల్ఎన్ రెడ్డి, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు షీ టీమ్స్

- నిఘా కళ్లతో షీ టీం బృందా పర్యవేక్షణ
- ఫిర్యాదుల స్వీకరణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం




**నల్లగొండ, విశాలభారతి:** నల్లగొండ షీ టీమ్ పోలీస్ బృందాలు జిల్లా వ్యాప్తంగా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతున్నాయని జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ నల్లగొండ షీ టీమ్స్ బృందాలు రక్షణ కల్పించే విషయంలోనే కాక మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా, పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ.ఆర్ కోడ్ స్కానింగ్ పద్ధతిలో, వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా పిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షీ టీమ్స్ వారి వెన్నంటి నిలిచేలా ముందుకు సాగుతున్నాయనీ అన్నారు. నల్లగొండ జిల్లా పరిధిలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులకు, మహిళా ఉద్యోగులకు మరియు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. సామాజిక మద్యమాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ లాంటి వాటిలో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వాటి ద్వారా పరిచయం పెంచుకోవడం, ఫోటోలు తీసుకొని మోసం చేస్తున్న కేసులు, వాట్సప్ ఫోటోలను స్క్రీన్ షాట్ తీసుకొని వాటిని మార్ఫింగ్ చేసి వాటినే ఆ అమ్మాయికి పంపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, అందువల్ల మహిళలు, యువతులు, అమ్మాయిలు చాలా జ్రాగ్రత్తగా ఉండాలని సూచించారు.



# ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్ వేడుకలు

**మణుగూరు, విశాలభారతి :** మండలంలోని , పి. వి. కాలనీ నందు గల హోలీ ఫ్యామిలీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రాజ్ మాట్లాడుతూ సైన్స్ అనేది జీవితంలో అనువైన పరిశోధన అని అన్నారు. విద్యార్థులు వీటిని విద్యార్థి దశలోనే సృజనాత్మకత అనేది చాలా ప్రాముఖ్యమైనదని తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ జెస్సి, ప్రిన్సిపల్ సిస్టర్, సిస్టర్ కృప, సిస్టర్ లిజి ఉపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు రఘు, పి ఈ టి, సోలం శీను, అనిత టీచర్, శ్రీను, సతీష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# స్థానిక సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హేమలత
- సిడిపిఓ కి వినతిపత్రం అందజేత

**మణుగూరు, విశాలభారతి :** స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మణుగూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు శనివారం నాడు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సిడిపిఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మణుగూరు ప్రాజెక్టు కన్వీనర్ బి శ్యామల రాణి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హేమలత మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల తో సమానంగా ఒంటిపూట బడులను ఎండాకాలం సెలవులను ఇవ్వాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న గ్యాస్, ఆరోగ్యలక్ష్మి ,ఇంటి అద్దె బిల్లులను చెల్లించాలని చెప్పారు.టిఎస్ఆర్టిసి కార్గో బస్సు ద్వారానే సరుకులను సెంటర్లకు సప్లై చేయాలని అంగన్వాడి సెంటర్లకు ప్రభుత్వం సప్లై చేస్తున్న స్టేషనరీని తక్షణమే సప్లై చేయాలని ప్రతి నెల పదో తారీకు లోపు జీతాలు ఇవ్వాలని మిషన్ భగీరథ ద్వారా అంగన్వాడి సెంటర్ లకు మంచినీళ్లు సప్లై చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఉప్పుతల నరసింహారావు, సిఐటియు నాయకులు సత్ర పల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా దినోత్సవ వారోత్సవాలు

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని స్థానిక పాఠశాలలో జిల్లా మహిళా శిశు సంక్షేమ వయోవకుల శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా లింగ సమానత్వం మరియు మహిళ బాలిక హింస నిరోధక మరియు హెల్ప్ లైన్ నెంబర్స్ గురించిఅవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్ కాటంరాజు, ఏసీ డిపో మేడం సమీరా మిర్జా, మండల సూపర్వైజర్స్ శోభారాణి, సూర్య కళ, సువర్ణ, వార్డు కౌన్సిలర్స్ బొడిగా అరుణ బాలకృష్ణ, స్కూల్ హెడ్ మాస్టర్ పుష్పలత, హెల్త్ డిపార్ట్మెంట్ స్టాప్ సఖి సెంట్రల్ అడ్మిన్ లావణ్య మంజులత తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన సేవ ప్రత్యేక కౌంటర్ ప్రారంభం

నడిగూడెం, విశాలభారతి: తెలంగాణ ప్రజా పాలనలో దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగించేందుకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవ ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు మండల ప్రత్యేక అధికారి డిఎఫ్ఓ సతీష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, మహాలక్ష్మి గృహలక్ష్మి ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులను సవరణ చేసుకునేందుకు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్య నారాయణ, తాసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ ,ప్రజా పాలన ఇన్చార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోండి

**డాక్టర్ దుర్గా భవాని**



పినపాక , విశాలభారతి : మార్చి 3న నేషనల్ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా 3 రోజుల పాటు నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గ భవాని కోరారు. శనివారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు . పలు కారణాలతో మిగిలిపోయిన చిన్నారులకు 4, 5వ తేదీల్లో ఇంటింటికీ తిరిగి అందిస్తారని అన్నారు. బయట ప్రాంతం నుంచి వచ్చినవారు బస్టాండ్ల వద్ద కూడా పోలియో చుక్కలు వేయించాలని వారు కోరారు.



# సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీడీవో సునీత**

నూతనకల్, విశాలభారతి: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం నుండి మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో ప్రజా పాలనా సేవకేంద్రం ప్రారంభం అవుతుందని ఎంపీడీవో సునీత ఓ ప్రకటనలో తెలియజేశారు, ప్రజా పాలనకు సంబంధించిన పాత దరఖాస్తు లో మార్పులు చేర్పులు, కొత్త దరరఖాస్తు ల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని, మండలం పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ ల ప్రజలు ప్రజా పాలన సేవా కేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .



# గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన పాయం

- పినపాక మండలంలో పర్యటించిన శాసనసభ్యులు
- పలు కుటుంబాలను పరామర్శ

**మణుగూరు, విశాలభారతి:** మండలంలోని కూనవరం గ్రామపంచాయతీలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం నాడు గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించి జీరో బిల్లును కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 270224 రోజున కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాన్ని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారన్నారు. ప్రతినెల 200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా ఇస్తున్నామని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు ప్రజలందరికీ 6 గ్యారంటీలు తప్పకుండా అమలు చేస్తామని అని అన్నారు. అనంతరం ఆయన పినపాక మండలంలో పర్యటించారు. అనారోగ్య కారణాలతో శతమాతమవుతున్న ప్రజలకు తన ఆత్మీయ పలకరింపులతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రయాణం కొనసాగింది. తనను నమ్ముకున్న వారి కోసం, కార్యకర్తల కోసం ఎంత దూరమైనా ప్రయాణిస్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని శనివారం పలు కుటుంబాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**దేవరుప్పుల, విశాలభారతి:** సింగరాజుపల్లి గ్రామానికి చెందిన దాస నరసయ్య తల్లి సూర్యమ్మ సోమవారం మరణించిన విషయం తెలుసుకొని ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేశ్,బిఆర్ఎస్ నాయకులు ఏల సోమ సుందర్, అనంతోజు కృష్ణమూర్తి, తాటిపెల్లి మహేష్,బుక్క రాములు,పద్మయ్య,నర్సింహా,వెంకన్న, తదితరులున్నారు.

# గొర్రెలపంపిణీ నగదు బదిలీ ద్వారా చేయాలి

- జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్
- జిఎంపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం

**తొర్రూరు, విశాలభారతి:** ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా రెండో విడత గొర్రెల పంపిణీని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొర్రూరు మండల కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు యశస్విని రెడ్డి కి జిఎంపిఎస్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీ నీ నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బొల్లం అశోక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 80వేల మంది గొల్ల కురుమలు డీడీలు తీసి సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇప్పటి వరకు గొర్రెలు పంపిణీ చేయకపోవడంపై ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. ఒక్క డీడీకి 43,750 రూపాయలు చొప్పున డీడీలు తీసి గొల్ల కురుమలు అప్పుల పాలయ్యారని గత ప్రభుత్వం వారిని పట్టుకున్న పట్టించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదు. డీడీలు కట్టడానికి మిత్తిలకు తెచ్చి బంగారం కుదరపెట్టి గొల్ల కురుమలు ఇబ్బందులు పడుతున్నారు. కట్టిన డబ్బులకు మిత్తిలు పెరుగుతున్నాయి తప్ప గొర్రెలు పంపిణీ చేస్తామని మాత్రం ప్రభుత్వం స్పందించడం లేదు. కార్యక్రమంలో బసనబోయిన వినోద్, మహేష్, రాజేష్, సర్వి నాగరాజు, బొమ్మనబోయిన కొమరయ్య, బొల్లం నరేష్, నూకల మణి, చిన్నాల మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**నడిగూడెం, విశాలభారతి:** మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ చేసిన 20 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐజి. అజయ్ కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో కుక్కడపు అచ్చయ్య తండ్రి రంగయ్య వయసు 62 సంవత్సరాలు వారి ఇంటి వద్ద సుమారుగా మధ్యాహ్నం 3 గంటల సమయంలో తనిఖీ చేయగా సుమారుగా 20 కింటాలు అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ పట్టుబడి చేయడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.






# సిఐకి ఘనంగా సత్కారం

**అశ్వాపురం, విశాలభారతి :** సంక్షేమంలో, శాంతి భద్రతలను పరిరక్షించడంలో మండలంలో తనదైన ముద్ర వేసుకొని బదిలీ పై వెళ్తున్న సిఐ రవీందర్ కి శనివారం నాడు సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి అధికారికి సాధారణంగా బదిలీలు సర్వసాధారణమని, అయితే సీఐగా విశిష్టమైన సేవలను అందించి ఎన్నో కీలకమైనటువంటి కేసులను చాకచక్యంగా నిర్వర్తించారని వారిని కొనియాడారు. ప్రతి ఒక్క కేసును ఒక సవాల్ గా తీసుకొని పోలీసు శాఖలో ప్రతి అంశానికి క్షేమంగా లోతుగా విశ్లేషించి ఒక సిస్టం మ్యా టిక్ గా చర్యలు తీసుకుంటారని ఎలాంటి సమస్య అయినా సమర్థవంతంగా ఎదుర్కొని పరిష్కరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు బి 5 పి రామిరెడ్డి, కె.వి. రెడ్డి, మురళి, అశ్వాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ బూర జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీ తంగేడిపల్లి కేంద్రంలోని క్రీడా మైదానంలో భువనగిరి పార్లమెంటు క్రికెట్ ప్రీమియర్ లీగ్ 2 లో భాగంగా ఈరోజు బోనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బిఎల్ఆర్ ఫౌండేషన్ అధినేత బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు క్రీడాకారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,బిజెపి సీనియర్ నాయకులు ఆలె చిరంజీవి, ఇస్కాగుల నాగరాజు, వరగంటి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఒకేసారి ఉద్యోగులుగా ఎంపికైన భార్యాభర్తలు



**నడిగూడెం, విశాలభారతి:** ఇటీవల ప్రకటించిన గురుకుల పాఠశాల ఉపాధ్యాయ పోస్టుల్లో మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన భార్య భర్తలు ఒకేసారి ఉద్యోగాలు పొందామని కందిమల్ల రవి తేజస్విలు తెలిపారు. శనివారం పాత్రికేయులతో మాట్లాడుతూ ఇంతకాలం నిరుద్యోగులు గా ఉండి ఒకేసారి ఉద్యోగాలు పొందటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఇటీవల వరుసగా వెలువడుతున్న పలు ఉద్యోగ ఫలితాల్లో గురుకుల ఉపాధ్యాయ పరీక్ష ఫలితాల్లో జూనియర్ లెక్చరర్స్, పిజిటి, టీజీటీ లుగా నాలుగు ఉద్యోగాలు సాధించామన్నారు. PG, B.ed లను ఉస్మానియా విశ్వవిద్యాలయం లో పూర్తి చేసామన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని పట్టుదలతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చు అన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వ ఏర్పడ్డాక ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు



# హైకోర్టు కాలనీ హెచ్ఎంటి చెరువు గుర్రపు డెక్కన్ తొలగిస్తాం

**ఉప్పల్ , విశాలభారతి:** ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గుర్రపు డెక్కన్ తొలగిస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి అన్నారు. చిల్కానగర్ డివిజన్ లో ని హైకోర్టు కాలనీ నుండి హెచ్ఎంటి నగర్ వైపు ఉన్న నాచారం చెరువులోని గుర్రపు డెక్కను తొలగించే పనులను ఎమ్మెల్యే పర్యవేక్షించారు. మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలోని పలు చెరువులలో గుర్రపు డెక్కన్ తొలగించాలని చేసిన ప్రస్తావనకు వెంటనే స్పందిస్తూ జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగం అధికారులు యుద్ధ ప్రాతిపదికన గుర్రపుడెక్క తొలగించే పనులను ప్రారంభించారు.కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగం ఏఈ నరేష్‌రెడ్డి, వారి సిబ్బంది, హైకోర్టు కాలనీ అసోసియేషన్ సభ్యులు మధుసూదన్,బి ర్ స్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి,జి ఎస్ కోకొండ జగన్,బాణాల నారాయణరెడ్డి, మహమూద్,,ముద్దం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్,రామానుజన్, ఫార్కక్, ఫోటో బాలు, ఎండి షఫీ, ఎండి హనీఫ్,ఎండి గౌస్, బాలు, శ్యామ్, మొదలగువారు పాల్గొన్నారు

# కాంట్రాక్టర్ నయ ఇసుక దందా

- ఓనర్ల దగ్గర దొరికినంత దోచుకుంటున్న ఆ అధికారి
- పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న పట్టించుకోని సంబంధిత అధికారులు

**మణుగూరు, విశాలభారతి :** మండలం చిన రావిగూడెం ఇసుక క్వారీ లో దాదాపు 3 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను గిరిజన సొసైటీ నుంచి గత ఎమ్మెల్యే అండ దండలతో గిరిజన సొసైటీ ద్వారా హక్కులు పొందిన సదరు కాంట్రాక్టర్ తనకు అచ్చొచ్చిన అక్రమ సంపాదనే ధ్యేయం గా సొంత టిప్పర్ల ద్వారా రాత్రి పగలు అనే తేడా లేకుండా ఒకే వే బిల్లుతో వందల సంఖ్యలో టిప్పర్లను తరలిస్తూ అక్రమ సంపాదనను మూటకట్టుకున్నాడు. ఇది ఏంటి అని ప్రశ్నిస్తున్న విలేకర్లను బెదిరిస్తూ వారి కుటుంబాలను లక్ష్యం



చేసుకొని వారిపై పరోక్షంగా దాడులు చేస్తూ అసభ్య పదజాలంతో వారిని దూషిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు.గతంలో ఇసుకను స్టాక్ పాయింట్ వద్దకు చేర్చే క్రమంలో తన అనుచర ఘనంతో భారీ యంత్రాలను ఏర్పాటు చేసుకొని సొంత టిప్పర్ల ద్వారా గోదావరమ్మ గర్భం పై కాలు పెట్టి తన ఇష్ట రీతిలో ఇసుకను స్టాక్ పాయింట్ వద్దకు చేర్చినాడు. ఆ క్రమంలోనే తన టిప్పర్లు వెళ్ళడానికి అనువుగా వందల సంఖ్యలో చెట్లను తొలగించి అటవీ శాఖ అధికారులు కేసును నమోదు చేయగా జరిమానా కట్టిన ఆ ప్రబుద్ధుడి బుద్ధి మారలేదు. నేనే రాజు నేనే మంత్రి ల ప్రవర్తిస్తూ అధికారులు నా వాళ్ళే అధికారం నాతోనే అన్నట్టు వ్యవహరిస్తున్నాడు. నిజానికి మీ సేవా ద్వారా డి డి రూపంలో చలానా తీసుకున్న లారీ కి లోడింగ్ చేయటం సదరు నిర్వాహకుడి బాధ్యత. కానీ మన బడా బుడ్డా ఖాన్ టీ ఎస్ ఎం డి సి అధికారులతో కుమ్మక్కై లోడింగ్ ఛార్జిల పేరిట ప్రతీ లారీకి 1500 రూపాయలు అక్రమంగా వసూల్ చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించిన లారీ డ్రైవర్లను నీకు ఇష్టం ఉంటే చేయించుకో,లేకపోతే నీ దిక్కున్న చోట చెప్పుకో అని బెదిరింపులకు పాల్పడుతున్నాడు.

# అంగన్వాడి సూపర్వైజర్ ఇష్టారాజ్యం

- 15 ఏళ్లుగా ఒకే సెంటర్లో పనిచేసిన ఆయను వేరే సెంటర్ లో పనిచేయిస్తున్నవైనం
- కలెక్టర్ చర్య తీసుకోవాలని కోరుతున్న అంగన్వాడి టీచర్ సుకన్య



**తొర్రూర్ ,విశాలభారతి:** పట్టణ కేంద్రంలో భగత్ సింగ్ నగర్ అంగన్వాడి సెంటర్లో 15 ఏళ్లుగా పనిచేస్తున్న అంగన్వాడీ ఆయా ను గత ఎనిమిది నెలలుగా వేరే సెంటర్ కు సూపర్వైజర్ సిడిపిఓలు మార్చి అంబేద్కర్ నగర్ లో ఉన్న అంగన్వాడి సెంటర్ లో ఆయాను పనిచేయిస్తున్నారని భగత్ సింగ్ నగర్ సెంటర్లో పని చేస్తున్న అంగన్వాడి టీచర్ సుకన్య ఆవేదన వ్యక్తం చేశారు. దీని మూలంగా సెంటర్లో చదువుతున్న పిల్లలను అంగన్వాడి టీచరుగా పని చేస్తున్న తనను సిడిపిఓ సూపర్వైజర్లు ఇద్దరొకటై ఇబ్బందులకు గురి చేస్తున్నారని సుకన్య పత్రికా ముందు ఆరోపించారు. ఈ అంశంపై సిడిపిఓ కు సూపర్వైజర్ కు పలుమార్లు సుకన్య విన్నవించుకున్న ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారిష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా ను వేరే సెంటర్లో పని చేయించి నా సెంటర్లోనే పని చేస్తున్నట్లు గత ఆరు నెలల నుంచి ఆయాకు జీతం ఇస్తున్నారని వారు తెలిపారు. సుమారు ఎనిమిది నెలల పరిధిలో ఆగస్టు 17 తారీకు నుండి నేటి వరకు భగత్ సింగ్ నగర అంగన్వాడి సెంటర్ కు ఆయా రాలేదని సిడిపిఓ ను సూపర్వైజర్ ను అంగన్వాడి టీచర్ సుకన్య ఈ అంశంపై నిలదీస్తే అక్టోబర్ నెలలో ఐదవ తేదీన ఆయమ్మ అయిన రూప ను సూపర్వైజర్ సిడిపిఓ ఆఫీసుకు పిలిపించుకొని నాపై తప్పుడు ఫిర్యాదు చేయించి సిడిపిఓ సూపర్వైజర్ నన్ను మానసిక క్షోభకుగురి చేస్తున్నారని వారు తెలిపారు. వీరిద్దరి తీరు మూలంగా తనకు ఆత్మహత్య శరణ్యగా మిగిలిందని సుకన్య పత్రిక ముందు కన్నీళ్ల పర్యంతమయ్యారు. కావున జిల్లా కలెక్టర్ స్పందించి సిడిపిఓ సూపర్వైజర్ తీరుపై విచారణ చేపట్టి వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని సుకన్య కోరారు.

# ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన రైతు బిడ్డ



**చిట్యాల, విశాలభారతి:** రైతు బిడ్డ రెండు ప్రభుత్వ ఉద్యోగాలకి ఎంపికై శభాష్ అనిపించాడు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన చెరుకు వెంకన్న ఇటీవల కాలంలో విడుదల చేసిన గురుకుల నియామక పరీక్షా ఫలితాలలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు జూనియర్ లెక్చరర్,టీజీటీ సాధించడం జరిగింది. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో చెరుకు వెంకన్నకు తల్లిదండ్రులు గ్రామస్తులు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ నేను రైతు కుటుంబంలో పుట్టి చదువు పట్ల మక్కువ చూపించడంతో మా తల్లిదండ్రులు నాకు చదువు పైన ఉన్న శ్రద్ధను గుర్తించి వారు కష్టపడుతూ నన్ను పై చదువులు చదివించారు.



# మహిళల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డి**

**పాలకుర్తి, విశాలభారతి:** రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం తొర్రూర్ మండలంలోని అమ్మాపురంలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఈ క్రమంలోనే మహాలక్ష్మి పథకం కింద టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ వంటి పథకాలను తమ ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. త్వరలోనే అర్హులైన మహిళలకు నెలకి రూ.2500 ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు. అలాగే కాలేజ్ విద్యార్థులకు స్కూటీల పంపిణీ వంటి కార్యక్రమాలను కూడా తమ ప్రభుత్వం త్వరలోనే మొదలు పెడుతుందని అన్నారు. ఇక హనుమాండ్ల ట్రస్ట్ ద్వారా నియోజకవర్గ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, చీరల పంపిణీ అందులో ఓ భాగమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ప్రవేశాల గడువు తేదీ పొడిగింపు

**పాఠశాల ప్రిన్సిపాల్ బి. శంకర్ నాయక్**




**సూర్యాపేట, విశాలభారతి:** తల్లిదండ్రులు, విద్యార్థుల విజ్ఞప్తి మేరకు సూర్యాపేట మండలం ఇమాంపేట ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాల గడువు తేదీని ఈ నెల 2 వ తారీకు నుండి 11 తారీకు వరకు పొడిగించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి. శంకర్ నాయక్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మనవి చేశారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు అడ్మిషన్లు కోరే విద్యార్థులు www.telanganams.cgg.gov.iఅనే వెబ్ సైట్ ను సందర్శించి అప్లై చేసుకోవచ్చు, జనరల్ విద్యార్థులకు రూపాయలు 250 ఫీజు ఇతర విద్యార్థులందరికీ 125 రూపాయలు ఫీజు ఉంటుందని తెలియజేశారు.



# విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, విశాలభారతి:** క్షత్రియ యూత్ ఫెడరేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కుకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు శనివారం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న వేళ వారిని ప్రోత్సహించేందుకు కంపాస్ బాక్స్, పరీక్ష ప్యాడ్ సెట్ ను విద్యార్థులు అందరికీ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారిని అభినందిస్తూ ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారికి ఈ విధంగా చేయూతను అందిస్తున్నందుకు అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులు కూడా ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని ఉత్తమ ప్రతిభ కనబరచాలని తల్లిదండ్రుల ఆశల నెరవేర్చి జీవితంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్షత్రియ పెద్దలు శ్యామల రాజు, క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు సుధీర్ వర్మ , భీమరాజు రాము, కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంతోష్, సెక్రటరీ ప్రభాకర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం

- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన
- తెలంగాణలో కొలువుల జాతర,
- ఓయూ లో సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం

**సికింద్రాబాద్, విశాల భారతి:** 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల ఓయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపుతున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నికి కృతజ్ఞతలు చెప్పారు. అమరవీరుల ఆశయసాధనకై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని,తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో శనివారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. గత బి ఆర్ స్ ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో ఎప్పుడు డిఎస్సి ఊసుఎత్తకుండా నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహించి వారి జీవితాలతో చెలగాటం ఆడరని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు యువతకు అన్యాయం చేసింది అని,అందుకని ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఇంకా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారు అని దానికోసం యువజన కాంగ్రెస్ ముందుండి గెలిపిస్తుంది అని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ అంటేనే సంక్షేమం అని మన కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నివర్గాలకు సరియైన న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. యూనివర్సిటీ నాయకులు తెలంగాణ యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ వంగాల వెంకన్న, ఆర్టిఐ చైర్మన్ చల్ల నరేష్ కుమార్, భోగ జగదీష్ నేత, రాజు యాదవ్, బొక్క శ్రీనివాస్, రెడ్డి శీను ,రాజశేఖర్ పాల్గొన్నారు.



# ఘనంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదినం వేడుకలు

**ఎల్బీనగర్ ,విశాలభారతి:** మన్సూరాబాద్ డివిజన్ లో స్పందన బాలాజీ పాపయ్య పరమేశ్వర్ ఉచిత వృద్ధాశ్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా వృద్ధులకు పండ్లు, బ్లడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మన్సూరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్స్,పదవ తరగతి పరీక్ష కిట్లను అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆలూరి పుల్లయ్య, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గంట శ్రవణ్,సీనియర్ నాయకులు పృధ్విరాజ్ ,బోనం రఘుపతి స్వామి గౌడ్, విటల్ రెడ్డి,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రంగాదాముని చెరువును అత్యంత సుందరంగా తీర్చిద్దిద్దాలి.

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, విశాలభారతి:** రంగాదాముని చెరువు సుందరీ కరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్ పల్లి లోని రంగదాముని చెరువు పనులను అన్ని విభాగాల అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ చెరువు అభివృద్ధి కొరకు రూ.19 కోట్లు కేటాయించామని చెరువు చుట్టూ ప్రజలకు ఉపయోగ పడే విధంగా వాక్ ట్రాక్, పార్క్ తో పాటు విద్యుత్ దీపాలతో సుందరీకరణ చేసేందుకు ప్రణాళిక చేశామని ఇప్పటికే సగం పనులు పూర్తి చేశామని తెలిపారు. అదేవిధంగా మిగతా పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఏమైనా ఇబ్బంది ఉంటే తనకు తెలపాలని, అంతే కానీ పనుల్లో జాప్యం చేయొద్దని సూచించారు. తనను మూడోసారి అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు మౌలిక సదుపాయాల విషయంలో ఎటువంటి ఇబ్బందీ కలగకుండా ప్రతినిత్యం అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, హెచ్ ఎం డి ఎ రెవెన్యూ, జి హెచ్ ఎం సి ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధరణి పెండింగ్ సమస్యలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలి.

**విశాలభారతి,మేడ్చల్ కలెక్టరేట్ :** మేడ్చల్ జిల్లా కలెక్టరేటులోని విసి సమావేశ మందిరంలో ధరణి పోర్టల్ పై స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్ పాత్రో, స్పెషల్ డ్రైవ్ ధరణి పోర్టల్ పై అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఏవిధంగా పరిష్కరించాలి అనే విషయంపై ఆర్డీఓలకు,తహసీల్దార్లకు, ధరణి ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9 వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నిర్ణీత గడువు లోపల పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ధరణి పోర్టల్ లో ఉన్న మాడ్యూల్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతి ఒక్క మాడ్యూల్ గురించి వివరంగా తెలియపరచడం జరిగింది.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి ఆన్లైన్ లోనే కాకుండా ఫైల్స్ రూపంలో కూడా నిర్వహించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేదికలతో పూర్తిస్థాయిలో కలెక్టరేట్ కు సమర్పించాలని అన్నారు.చాల జాగ్రత్తతో పాటు వేగవంతంగా ఈ స్పెషల్ డ్రైవ్ ను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,డి ఆర్ ఓ హరిప్రియ,ఆర్డీఓలు, తహసీల్దార్లు, ధరణి ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# బొగారం గ్రామంలో నర్సరీనీ సందర్శించిన డి ఎల్ పి ఒ.



**విశాలభారతి,కీసర :** బోగారం గ్రామం లోని నర్సరీనీ జిల్లా డీ ఎల్ పి ఓ సంభీ రెడ్డి సందర్శించారు.ఈ సంధర్భంగా డి ఎల్ పి ఓ సంభి రెడ్డి మాట్లాడుతూ వచ్చేది వేసవి కాలం కావున నర్సరీలోనీ మొక్కలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.హరిత హారంలో పెట్టిన మొక్కలు ఎలా ఉన్నాయి అలాగే మళ్ళీ హరిత హారంలో భాగంగా గ్రామంలో మొక్కలు ఎక్కడ పెట్టాలి అని ముందస్తుగా గుర్తించుకోవాలని పంచాయితీ కార్యద్శికి సూచించారు.



# ఆగస్ట్ 29న 'సరిపోదా శనివారం'

నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ సెకండ్ కొలాబరేషన్ లో రాబోతున్న పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం'. 'అంటే సుందరానికీ' చిత్రంలో నాని సాఫ్ట్ పాత్రలో కనిపించగా, ఈ చిత్రంలో మునుపెన్నడూ లేని యాక్షన్-ప్యాక్డ్ క్యారెక్టర్‌లో ఆశ్చర్యపరచబోతున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి భారీ బడ్జెట్‌తో భారీ కాన్వాస్‌తో ఈ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.
తాజాగా మేకర్స్ బిగ్గెస్ట్ అప్డేట్ ఇచ్చారు. 'సరిపోదా శనివారం' ఆగస్ట్ 29న విడుదల చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. హీరో నాని పిడికిలి బిగించి మరో చెత్తో రౌడీని పట్టుకున్న అనౌన్స్‌మెంట్ పోస్టర్ చాలా పవర్ ఫుల్ గా వుంది.
ఈ చిత్రంలో ప్రియాంక అరుల్ మోహన్ కథానాయిక. SJ సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మురళి జి డీవోపీగా పని చేస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్.
ఈ పాన్ ఇండియా చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్ విడుదల కానుంది.



# అది నెపోటిజం ఎలా అవుతుంది..?

సినిమా ఇండస్ట్రీలో మెగా హీరో వరుణ్ తేజ్ 'లోఫర్' తో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ దిశ పటానీ. టాలీవుడ్ లో కెరీర్ ఆరంభించినప్పటికీ మొదటి సినిమా నిరాశ పరచడంతో బాలీవుడ్ లో బిజీగా ఉంది. అక్కడ చేసిన సినిమాలు మరియు పాత్రలు మంచి గుర్తింపు తెచ్చి పెట్టడంతో ప్రస్తుతం మోస్ట్ పాపులర్ హీరోయిన్స్ జాబితాలో చోటు దక్కించుకుంది. హీరోయిన్ గా దిశ పటానీ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు చాలానే ఉన్నాయి. చాలా కాలం తర్వాత సౌత్ లో కూడా ఈ అమ్మడు ప్రభాస్ కు జోడీగా నటిస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్ గా ఈ అమ్మడు ఇంత బిజీ గా ఉండటానికి కారణం ప్రముఖ దర్శక నిర్మాత కరణ్ జోహార్ అంటూ తాజా చిట్ చాట్ లో పేర్కొంది. తాజాగా ఒక కార్యక్రమంలో దిశా పటానీ మాట్లాడుతూ... నేను మోడలింగ్ చేస్తున్న సమయంలో నాలోని నటిని గుర్తించిన వ్యక్తి కరణ్ జోహార్. నాలో ఉన్న ప్రతిభను చూసి ఆయన అవకాశం ఇచ్చారు. అంతే తప్ప నేను స్టార్ కిడ్ అని కాదు, మరేదో కారణం వల్లో కాదు. నా ప్రతిభకు కరణ్ జోహార్ ఇచ్చిన ఆఫర్స్ ను కొందరు నెపోటిజం అంటూ విమర్శలు చేస్తున్నారు. నేను ఇండస్ట్రీలో అడుగు పెట్టిన తర్వాత హిట్స్ అంత సులభంగా రాలేదు. చాలా కష్టపడి ఈ స్థాయికి వచ్చాను. నెపోటిజం తో వచ్చిన వారు కష్టపడకుండా స్టార్స్ అవ్వగలరా అంటూ ఆమె ప్రశ్నించింది. ఇండస్ట్రీలో నెపోటిజం అంటూ గతంలో తీవ్ర మైన చర్చ జరిగేది. కానీ ఇప్పుడు కాస్త సైలెంట్ గానే పరిస్థితి ఉందని చెప్పాలి. ఇలాంటి సమయంలో దిశా పటానీ నెపోటిజం గురించి మాట్లాడటం, వారసత్వం ఉన్నంత మాత్రాన ఇండస్ట్రీలో అడుగు పెడితే నెపోటిజం అవ్వదు అన్నట్లుగా చెప్పుకొచ్చింది. దీని పై నెటిజన్స్ ఎలా రియాక్ట్ అవుతారు అనేది చూడాలి.

# నల్ల గౌనులో కియరా

వరల్డ్ రిచెస్ట్ బిజినెస్‌మేన్ ముఖేష్ అంబానీ పుత్రరత్నం అనంత్ అంబానీ- రాధిక మర్చంట్‌ల పెళ్లి సందడితో ముంబై కళకళలాడుతోంది. ఈ వేడుక కోసం విదేశాల నుంచి పాపులర్ పాప్ సింగర్స్ విచ్చేయగా, బాలీవుడ్ ప్రముఖుల తళుకుబెళుకులు హాట్ టాపిక్ గా మారుతున్నాయి. ఇప్పుడు కియరా వంతు. ఇంతకుముందే కియారా తన భర్త సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి జామ్‌నగర్‌కు చేరుకుంది. పెళ్లి వేదిక వద్ద ఈ బ్యూటీ స్పెషల్ అప్పియరెన్స్ గుబులు పుట్టించింది. కియారా అల్బినా డైలా రోజెస్ లైన్ నుండి అద్భుతమైన బృందంతో వేడుకకు హాజరయ్యారు. సాయంత్రం వేళ కళ్లు జిగేల్మనే లుక్ తో ఈ వేదిక వద్దకు కియరా విచ్చేసింది. కియరా డే 1 ప్రీవెడ్డింగ్ ఉత్సవాల ఫస్ట్ లుక్ లను షేర్ చేయగా అది వైరల్ గా దూసుకెళ్లింది. అందమైన నలుపు రంగు బాడీకాన్ దుస్తులు ధరించిన కియారా బోల్డ్ అండ్ డీప్ నెక్‌లైన్ లుక్ తో మతులు చెడగొడుతోంది. ఈ డిజైనర్ దుస్తులకు కుడి భుజంపై చిన్న పువ్వుతో ప్రత్యేక ఆకృతిని సెట్ చేయడం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. కోహ్లా షీర్ లైట్ హైలైటర్ కియరా అందాన్ని మరింత పెంచిందని చెప్పాలి. కియారా తెల్లని స్టోన్డ్ ఇయర్ కఫ్‌లు వెదర్ కి గాంభీర్యతను పెంచాయి. ప్రఖ్యాత లక్ష్మీ లెహర్ స్టైలింగ్ చేసిన ఈ లుక్ మతులు చెడగొట్టింది. వేదిక వద్ద చూపరుల కళ్లు తిప్పకోనివ్వని ట్రీట్ ఇది. అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్, రజనీకాంత్ వంటి ప్రముఖులు హాజరవడంతో ప్రీ-వెడ్డింగ్ వేడుకలకు ప్రత్యేక శోభ సంతరించుకున్నాయి. పెళ్లి ఈవెంట్‌పై చాలా ఉత్కంఠ నెలకొంది. ఒక సరికొత్త థీమ్, డ్రెస్ కోడ్‌తో ప్రతిరోజూ అతిథులు కనిపిస్తున్నారు.



# 'గామి' లాంటి సినిమా ఇప్పటివరకూ రాలేదు

విశ్వక్ సేన్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రంలో చాందినీ చౌదరి కథానాయిక. ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ ప్రజెంట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తింది. ఈ చిత్రం మార్చి 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హీరో విశ్వక్ సేన్ విలేకరుల సమావేశంలో 'గామి' విశేషాలని పంచుకున్నారు.

**గామి జర్నీ ఎప్పుడు మొదలైయింది?**
దర్శకుడు విద్యాధర్ నేను చేసిన 'వెళ్లిపోమాకే' చూసి సంప్రదించారు. అప్పటికి 'ఈ నగరానికి ఏమైయింది' రిలీజ్ కాలేదు. తను కథ చాలా పెద్ద కాన్వాస్ లో కథరాసుకున్నాడు. తను ఆ కథని తీయగలడనే నమ్మకంతో ప్రాజెక్ట్ లోకి వెళ్లాను. ఆ సినిమాకి ఐదేళ్ళు పడుతుందని నాకు ముందే తెలుసు. ఒకవేళ ఏడాదిలో తీయాలనుకుంటే వందకోట్ల పైగా బడ్జెట్ అవుతుంది. వారణాసి, కుంభమేళలో గొరిల్లా షూట్ చేయగలిగాం. అలా బడ్జెట్ కలిసొచ్చింది. సమయమే దీనికి పెద్ద పెట్టుబడి. ఇది ఎప్పుడొచ్చిన కొత్తగా వుండే సినిమా. ఎందుకంటే ఈ తరహాలో ఇప్పటివరకూ ఎవరూ తీయలేదు. ఎప్పుడు వచ్చినా ఇంతే అద్భుతమైన క్యాలిటీతో రావాలని ముందే నిర్ణయించుకున్నాం. ఇప్పుడు సరైన టైమ్ లోనే వస్తున్నాం.

**అప్పటికి ఇప్పటికి మీ ఇమేజ్ లో మార్పు వచ్చింది కదా దానికి గట్టట్టు ఏమైనా మార్పులు చేశారా?**
అలా చేస్తే సినిమా చెడిపోతుంది. మా టీంలో అ సందేహాలు ఎవరికీ లేవు. ఆ మీటర్ లో లెక్కలు వేసుకొని చేసిన సినిమా కాదు.

**మీ సినిమాల్లో ముందు పాటలు హిట్ అయి జనాల్లోకి వెళతాయి.. గామి మాత్రం అందుకు భిన్నంగా వుంది కదా?**
గమ్యాన్ని పాట ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత పిక్ అప్ అయ్యింది. శంకర్ మహదేవన్ గారు పాడిన పాటని శ్రీశైలంలో విడుదల చేస్తున్నాం. అది బావుంటుంది. నిజానికి ఈ సినిమా ప్రమోషన్స్ దగ్గర నుంచే చాలా జాగ్రత్తలు తీసుకున్నాను. మొన్న ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కూడా ఈ సినిమాలో ఏమి ఉండవో క్లియర్ గా చెప్పాను. కమర్షియల్ ఎలిమెంట్స్ లేకుండా బ్లాక్ బస్టర్ అయ్యే సినిమాలు చాలా వున్నాయి. 'తుంబాద్' సినిమాలో కూడా ఎలాంటి హంగులు వుండవు. కానీ కథలో లీనమైపోతాము. గామి చాలా ఎమోషనల్ ఫిల్మ్. క్యారెక్టర్స్ కి కనెక్ట్ అయిన తర్వాత సెకండ్ హాఫ్ స్క్రీన్ ప్లే మొత్తం ఊపిరాడనివ్వదు.ఈ సినిమాకి పెద్ద కమర్షియల్ ఎలిమెంట్ ఎమోషన్. ఖచ్చితంగా ఇంటర్నేషనల్ స్థాయిలో ఒక క్రిస్టఫర్ నోలన్ సినిమా చూసిన అనుభూతిని అందిస్తుంది.

**దర్శకుడు విద్యాధర్ గురించి ?**
విద్యాధర్ షూటింగ్ ముందు స్క్రిప్ట్ అంతా చదవాలని చెప్పాడు. చదవాను. చాలా పెద్ద స్క్రిప్ట్. చదువుతున్నప్పుడే అసలు దిన్ని ఎలా తీయగలమనే భయం వేసేది. ఈ సినిమా కోసం దర్శకుడు ఓ మూడేళ్ళు ముందుగానే ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేసుకున్నాడు. తన ఆఫీస్ అంతా ప్రిపరేషన్ వుంటుంది. దాదాపు తొమ్మిదేళ్ళు ఈ సినిమాతోనే వున్నాడు. తను అనుకున్న సినిమాని అనుకున్నట్లు తీయాలంటే ఎలాంటి రిసెర్చ్ చేయాలో ముందుగానే చేసుకున్నాడు. ఈ సినిమా టీం మొత్తం పది శాతం అయితే 90 శాతం కష్టం దర్శకుడిదే.

# భీమా' అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది

**: ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో గోపీచంద్**



మాచో హీరో గోపీచంద్ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా. ఈ సినిమాకి ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ లావిష్ గా నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్ గా నటించారు. టీజర్ , ట్రైలర్, పాటలు ఇలా సినిాకు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హన్మకొండ వరంగల్ లో మ్యాసీవ్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పద్మశ్రీ గడ్డం సమ్మయ్య ఈ వేడుకకు అతిథులుగా హాజరయ్యారు. భారీ సంఖ్యలో అభిమానులు, ప్రేక్షకులు మధ్య ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్లో మాచో హీరో గోపీచంద్ మాట్లాడుతూ..చాలా రోజుల తర్వాత మీ అందరినీ చూడటం చాలా ఆనందంగా వుంది. ఇన్నేళ్ళ నుంచి నన్ను మీ గుండెల్లో పెట్టి చూసుకుంటున్న మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ వేడుకకు అతిథులుగా వచ్చిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారికి , పద్మశ్రీ గడ్డం సమ్మయ్య గారికి ధన్యవాదాలు. ఈ సినిమా మొదలుకావడానికి కారణం మా కో ప్రొడ్యూసర్ శ్రీధర్ గారు. ఆయనే హర్ష ని పరిచయం చేశారు. భీమా అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. ప్రతి సీన్ చాలా బావుటుంది. నేను సాధారణంగా ఇలా చెప్పాను... కానీ ఈ సినిమా కేక పుట్టిస్తుంది. అందులో సందేహం లేదు. ఇంత బాగా సపోర్ట్ చేసిన నిర్మాత రాధమోహన్ గారికి ధన్యవాదాలు. సినిమా ఇంత బాగా రావడానికి కారణం ఆయనే. చాలా గ్రాండ్ గా నిర్మించారు. కో స్టార్స్ మాళవిక, ప్రియ, ఈ సినిమాలో నటించిన అందరికీ ధన్యవాదాలు. మా మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. సినిమా వేరే లెవల్ లో కొట్టాడు. రామ్ లక్ష్మణ్, వెంకట్, రవి వర్మ చాలా ఎక్స్ ట్రార్డినరీ ఫైట్ సీక్వెన్స్ ఇచ్చారు. ఇంటర్వెల్, క్లైమాక్స్ ఫైట్స్ గొప్పగా అలరిస్తాయి. అజ్జు చాలా పవర్ ఫుల్ డైలాగ్స్ రాశాడు. తను చాలా మంచి రైటర్ అవుతాడు. ఈ సినిమాలో పని చేసిన ప్రతి టెక్నీషియన్ కి థాంక్స్. ఈ వేడుకకు సహకరించిన పోలీసులకు, కాలేజ్ యాజమాన్యానికి అందరికీ ధన్యవాదాలు' తెలిపారు.

# సేవ్ ద టైగర్స్ 2 ట్రైలర్ రిలీజ్



సూపర్ హిట్ వెబ్ సిరీస్ 'సేవ్ ద టైగర్స్' సీజన్ 2 వచ్చేస్తోంది. ఫస్ట్ సీజన్ సేవ్ ద టైగర్స్ ఆడియెన్స్ ను బాగా ఆకట్టుకోవడంతో ఈ సెకండ్ సీజన్ పై మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి. ఈ నెల 15వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో 'సేవ్ ద టైగర్స్ 2' స్ట్రీమింగ్ కాబోతోంది. మహి వి. రాఘవ్, ప్రదీప్ అద్వైతం ఈ వెబ్ సిరీస్ ను క్రియేట్ చేశారు. అరుణ్ కొత్తపల్లి దర్శకత్వం వహించారు. ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్యకృష్ణ, పావని, జోర్దార్ సుజాత, శ్రీకాంత్ అయ్యంగార్, గంగవ్వ, వేణు యెల్దండి, సీరత్ కపూర్, పావని గంగిరెడ్డి, దేవయాని, దర్శన బానిక్, హర్ష వర్ధన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ ట్రైలర్ ను ఇవాళ రిలీజ్ చేశారు. 'సేవ్ ద టైగర్స్ 2' ట్రైలర్ రిలీజ్ సందర్భంగా షో క్రియేటర్ మహీ వి రాఘవ్ మాట్లాడుతూ సేవ్ ద టైగర్స్ కు సెకండ్ సీజన్ అనౌన్స్ చేయడం థ్రిల్లింగ్ గా ఫీలవుతున్నాం. సేవ్ ద టైగర్స్ ఫస్ట్ సీజన్ కు మించిన హ్యూమర్, సస్పెన్స్, ఫన్ ను సీజన్ 2లో మీకు అందించబోతున్నాం అన్నారు. 'సేవ్ ద టైగర్స్ 2' ట్రైలర్ ఎలా ఉందో చూస్తే..ట్రైలర్ బిగినింగ్ నుంచే ఫన్ రైడింగ్ గా ఉంటూ హిలేరియస్ గా సాగింది. వైవాహిక జీవితంలో విసిగిపోయిన భర్తలుగా ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్య కృష్ణ మరోసారి తమ ఫ్రస్టేషన్ తో నవ్వించారు.

# ఆరంభం ఫస్ట్ లిరికల్



మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా "ఆరంభం". ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై అభిషేక్ వీటీ నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్ వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఆరంభం సినిమా నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ 'అనగా అనగా.' యంగ్ హీరో శ్రీ విష్ణు చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ - "ఆరంభం" సినిమా టీజర్, ఫస్ట్ లిరికల్ సాంగ్ ను ఇప్పుడే చూశాను. టీజర్, సాంగ్ చాలా బాగుంది. ఫ్రెష్ గా అనిపించాయి. ఈ మూవీ నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. చూడగానే నేను ఇంప్రెస్ అయినట్లే థియేటర్ కి వచ్చే ఆడియెన్స్ కు కూడా "ఆరంభం" సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను. డైరెక్టర్, ప్రొడ్యూసర్..మిగతా వాళ్లు అంతా యంగ్ టీమ్ ఈ సినిమాకు పనిచేశారు. మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా,అన్నారు. అనగా అనగా పాటకు స్వరూప్ గోలి లిరిక్స్ అందించగా..ఎస్ పి చరణ్ పాడారు. సింజిత్ ఎర్రమిల్లి క్యాచీ ట్యూన్ తో పాటను కంపోజ్ చేశారు. వాలే పొద్దుల్లో పాడిందే పాట, చుట్టేస్తుంటారే ఈ ఊరంతా..హద్దే లేకుండా ఆడిందే ఆట, లేదే బేజారంట.. సాగే మేఘాలే దారే మారాయే, చూసొద్దామా ఈ సరదాలంటూ, వీచే గాలుల్నే అటుగా తిప్పాయే, రారా ఓ సారంటూ..మది పాడే ఈ సంగీతం దరి రాదే ఏ సంకోచం, మరి మీదే ఈ సల్లాపం, అంటూ సాగిందే మీ పయనం.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.